జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి గురువారం 11 జూన్ 2026 సంపుటి : 14 సంచిక : 283 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# వాగులను కబలించే కబ్జాకోరులను వదిలిపెట్టం

**తహసీల్దార్ గౌతమ్ కుమార్**

**గుండ్లవాగులో అక్రమ కాంపౌండ్ వాల్ కూల్చివేత.. రెండు జేసీబీలతో చర్యలు**

**కాల్వలు, వాగులు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**111 జీవో పరిధిలో భూకబ్జాలకు చెక్.. రెవెన్యూ అధికారుల హెచ్చరిక**




**మొయినాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి):**
మొయినాబాద్ మండలంలోని తొల్కట్ట గ్రామ శివారులో గుండ్లవాగును కబ్జా చేసేందుకు చేపట్టిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. సర్వే నెంబర్లు 159, 162, 163, 175, 177 ప్రాంతాల గుండా ప్రవహిస్తున్న గుండ్లవాగులో సర్వే నెంబర్ 162లో కొందరు వ్యక్తులు మట్టిపూడ్చి భారీ కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు సమాచారం అందడంతో తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. మండల సర్వేయర్ జలజ, ఇరిగేషన్ శాఖ అధికారుల సమక్షంలో భూమిని సర్వే చేసిన అనంతరం వాగు పరిధిలో నిర్మించిన సుమారు 300 మీటర్ల అక్రమ రాతి కాంపౌండ్ వాల్‌ను రెండు జేసీబీల సహాయంతో కూల్చివేశారు. ఈ చర్యతో వాగు సహజ ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న నిర్మాణాలను పూర్తిగా తొలగించారు.

- మిగతా2లో

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో పరిగి అభివృద్ధికి కార్యాచరణ

**ఎమ్మెల్యే సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి: చైర్‌పర్సన్ రజిత వెంకటేష్**



**పరిగి, జూన్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా పరిగి పురపాలక సంఘంలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు అవకాశం కలుగుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ఆమె పాల్గొని ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో జిల్లా ఎస్పీ స్నేహా మిశ్రా, ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో "రక్షణ నేత్ర" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, ప్రజలు, అధికారులు పరస్పర సహకారంతో శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్, కౌన్సిలర్లు షాహేదా బేగం, హబీబున్నిసా అయ్యూబ్, యూసుఫ్, రవీందర్, తాహేర్, కో-ఆప్షన్ సభ్యులు అక్బర్ హుస్సేన్, ఆంజనేయులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రాములు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రహిత సమాజం కోసం
# రాజీ లేని కృషి చేస్తాం



**శేరిలింగంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి):**
ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులు,ఎలక్ట్రికల్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా 5 చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఉషముళ్ళపూడి కమాన్ నుండి

- మిగతా2లో

## ఎఫ్సిడిఏ ప్రారంభోత్సవ సభకు
# బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

**యాచారం, జూన్ 10 (ప్రజాజ్యోతి):**
మీర్ఖాన్ పేటలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఎఫ్సిడిఏ) భవన ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీశైలం, మేడిపల్లి నక్కర్త సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఫ్యూచర్ సిటీతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో రవాణా రంగం అభివృద్ధి చెందడంతో పాటు యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో ఈ ప్రాంతం ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు.. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలు మెరుగైన అభివృద్ధిని సాధిస్తాయని చెప్పారు. ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎరుకల బాలరాజు, నాయకులు ఆడాల గణేష్, కందుకూరి బాల రాజ్ తదితరులు బయలుదేరిన వారిలో ఉన్నారు.





# మోమిన్ పేట్ గ్రామసభ నిర్వహణ

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ .






**మోమిన్ పేట్. జూన్ 10 (ప్రజా జ్యోతి )** మోమిన్‌పేట మండల పరిధిలోని మోమిన్ పెట్ మండల కేంద్రంలోని మోమిన్ పెట్ గ్రామంలో బుధవారంగ్రామసభను సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గ్రామసభలు కీలకమని, ప్రజలు తమ సమస్యలను గ్రామసభ వేదికగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామన్నారు కార్యక్రమంలో విద్యుత్ ఏఈ వెంకటేశం మిషన్ భగీరథ రాకేష్ పంచాయత్ కార్యదర్శి మల్లేష్ గౌడ్ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి జిపిఓ వెంకటరెడ్డి వార్డ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎక్సైజ్ శాఖలో పట్టుబడిన బైక్ వేలం

– వికారాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాఘువీణ



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 10 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ ఎక్సైజ్ శాఖ పరిధిలో పట్టుబడిన వాహనాల వేలం గురువారం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాఘువీణ తెలిపారు. రంగారెడ్డి జిల్లా డివిజన్ ఎక్సైజ్ కమిషనర్, వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు ఈ వేలం జరుగుతోంది. జూన్ 11, 2026 గురువారం ఉదయం 11:30 గంటలకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఆవరణలో హోండా షైన్ బైక్ (టిఎస్ 34 ఇ 0649)ను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు నిర్ణీత సమయానికి హాజరై బిడ్లు సమర్పించాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం 8712658755 నంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

# బదిలీపై వెళుతున్న డీఈఓ రేణుకాదేవికి ఘన వీడ్కోలు








**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 10( ప్రజా జ్యోతి):** జిల్లా విద్యాదికారి రేణుకాదేవి బదిలీపై వెళుతున్న సందర్భంగా, వారి సేవలను గౌరవిస్తూ కలెక్టరేట్ సమావేశ హాల్లో బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది, మండల విద్యాదికారులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు రేణుకాదేవి సేవలను ప్రశంసిస్తూ, వారి నాయకత్వంలో జిల్లాలో విద్యాశాఖ అభివృద్ధిని స్మరించుకున్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం రేణుకాదేవిని శాలువాలతో సన్మానించారు. తమ 9 సంవత్సరాల పదవీకాలంలో పారదర్శక పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో రేణుకాదేవి చూపిన కృషి విశేషమని వక్తలు కొనియాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో వారి చురుకుదనం, సేవాభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేణుకాదేవి మాట్లాడుతూ, జిల్లాలో పనిచేసిన అనుభవం ఎంతో సంతృప్తికరంగా ఉందని, ఉపాధ్యాయులు, అధికారులు అందించిన సహకారం మరువలేనిదని చెప్పారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ముగింపులో జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, మండల విద్యాదికారులు రేణుకాదేవిని శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. వారి భవిష్యత్ కార్యాచరణ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా. సర్పంచ్ ఉప సర్పంచ్





**చౌడాపురం మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 20 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు గత రెండు మూడు నెలల నుంచి గ్రామానికి రాక త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉండటంతో గ్రామ సభలో చర్చించిన సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,పంచాయతీ కార్యదర్శి సురేందర్,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ మరియు వార్డ్ మెంబర్లు చర్చించడంతో త్రాగునీటి సమస్యను తీర్చడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ నుండి గ్రామంలో వాటర్ ట్యాంక్ దగ్గర కొత్తగా బోర్ వెల్ పాయింట్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీటి సమస్యను పరిష్కరించడానికి కొత్త బోరు వేయించడం చాలా మంచి విషయం కానీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కర్నే రాములు,పెంటల చెన్నయ్య,జంబుల రాఘవేందర్,జోగు కృష్ణయ్య,ఎడ్ల చెన్నయ్య,దారముని చెన్నయ్య జోగు శ్రీనయ్య,పెంటల విజయ్, శేఖర్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వాగులను కబలించే కబ్జాకోరులను వదిలిపెట్టం





-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ మాట్లాడుతూ, వాగులు, కాల్వలు, చెరువులను కబ్జా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. వాగు ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ పేరుతో 111 జీవో పరిధిలోని ప్రభుత్వ జలవనరులపై కన్నేస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈలు శివకుమార్, వరప్రసాద్, జీపీఓ గణేష్, రెవెన్యూ సిబ్బంది జానకిరామ్, రవి, నర్సింహా, అజీజ్, రామకృష్ణ, రాజు, అమర్, తదితరులు పాల్గొన్నారు. అధికారులు చేపట్టిన ఈ చర్యను స్థానిక ప్రజలు స్వాగతించారు.

# ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన ప్రారంభోత్సవానికి తరలిన నేతలు




**తలకొండపల్లి,జూన్ 10 (ప్రజాజ్యోతి)** తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్.సి.డి.ఏ) కార్యాలయానికి పునాది వెయ్యడం జరిగిందని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవన ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రివర్గంతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై బహిరంగ సభలో ప్రసంగించే సభకు తలకొండపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకురు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,అభిమానుల,ప్రజలు,మహిళలు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమాన్ని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డేవిడ్,మాజీ ఎంపిటీసీ రాములు,శేంకర్,యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్,శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు బయలుదేరడం జరిగింది..

# వాహనాలు నడిపేటపుడు సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి





**మోమిన్ పేట్. జూన్ 10 (ప్రజా జ్యోతి)** ఐ జి షానవాజ్ ఖాసీం నవ తెలంగాణ మోమిన్ పేట్ బుధవారం మోమిన్ పేట్ లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం కార్యక్రమం లో పాల్గొన్నారు. మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను ఐజీ షానవాజ్ అధికారికంగా ప్రారంభించారు. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ మరియు శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయగలదని తెలిపారు. మోమిన్ పెట్ లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మరియు ఎస్పి స్నేహ మెహ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజి షాహనవాజ్ పోలీసులకు పలు సూచనలు చేశారు.నేర నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు.వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ , హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. ఈ సీసీ కెమెరాలు నేరాల నివారణకు, నిందితుల గుర్తింపుకు మరియు ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడానికి దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో డి ఎస్పీ అంజయ్య, సి ఐ వెంకట్, ఎస్ ఐ భరత్ భూషణ్, తహసీల్దార్ రవీందర్, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు మరియు ప్రజలు పాల్గొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ఐజీ గారు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడాకారుడికి ఆర్థిక సహాయం చేసిన ఆర్.బి .ఓ ఎల్, సీఈఓ

-రూ,1.5 లక్షల చెక్కు అందజేసి అభినందించారు

-మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

-ఆర్ బి ఓఎల్ సిఈఓ శ్రీనివాసరెడ్డి



**పెద్దేముల్ జూన్ 10 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలానికి చెందిన ఓ క్రీడాకారుడు అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 24న మలేషియాలో జరగనున్న అంతర్జాతీయ సెయిలింగ్ పోటీలలో పాల్గొనే అవకాశం దక్కించుకున్న పెద్దేముల్ మండలం గాజీపూర్ కు చెందిన జాతీయ క్రీడాకారుడు హర్షవర్ధన్‌కు తాండూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్ బి ఓ ఎల్ కంపెనీ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తన వంతు ఆర్థిక సహాయంగా రూ,1.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. బుధవారం రోజు తాండూరు పట్టణ శివారు లోని ఆయన నివాసంలో గ్రామానికి చెందిన నాయకుడు లాల్ రెడ్డి, సమక్షంలో జాతీయ క్రీడాకారుడు హర్షవర్ధన్‌కు లక్ష యాభై వేల చెక్‌ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరింతగా ఆత్మస్థైర్యం పెంచుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించి తాండూర్ నియోజకవర్గంలో పాటు దేశానికే గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారులకు అండగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. హర్షవర్ధన్ మలేషియాలో విజయం సాధించి తెలంగాణ రాష్ట్రం పేరు మారుమ్రోగలన్నారు. హర్షవర్ధన్ స్పందిస్తూ, తనకు ఆర్థిక సాయం అందించి తనకు ఆత్మస్థైర్యం నింపిన ఆర్ బి ఓ ఎల్, సీఈఓ శ్రీనివాస్ రెడ్డికి కుటుంబం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లాల్ రెడ్డి, పర్యాద రామకృష్ణ తదితరులు ఉన్నారు

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**మాటుగూడెం అంబేడ్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల**



పరిగి, జూన్ 10: పూడూరు మండలం మాటుగూడెం గ్రామంలో జూన్13న నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంద్రన్నలు బుధవారం విడుదల చేశారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశంలోని అనేక సామాజిక, రాజకీయ సమస్యలకు రాజ్యాంగం మార్గదర్శకంగా నిలిచిందని, ప్రస్తుతం రాజ్యాంగ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాటిని పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అంబేడ్కర్ ఆశయాలను చాటిచెప్పే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగి కౌన్సిలర్ ఎజాజ్, రజక సంఘం నాయకులు రాములు, కడుమూర్ సర్పంచ్ శివశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరాములు, సీపీఐ నాయకుడు పీర్ మహమూద్, అంబేడ్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, కోళ్ల యాదయ్య, సైదుపల్లి రాములు, మాల మహానాడు జిల్లా నాయకుడు కడుమూర్ రాజు, ఉపాధ్యాయులు అనంతయ్య, వెంకటయ్య, అంజయ్య, మాటుగూడెం అంబేడ్కర్ సంఘాల నాయకులు సురేష్, విజయ్‌బాబు, మల్లేశం, కిష్టయ్య, రమేష్, గోపాల్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి,ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని,రోడ్డు విస్తరణ పనుల వలన మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడం జరిగినది అని,మంచి నీటి పైప్ లైన్ పనులు వెంటనే పునరుద్ధరణ చేపట్టడం జరిగినది అని అధికారులను పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను పిఎసి చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని.ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని మరియు రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం,ఇంధనం ఆదా అవుతుంది ,ట్రాఫిక్ సమస్య నివారణకై,నాణ్యమైన,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని,ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది .ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు సిఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్,ఏఈ.సాయి యుగంధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జలమండలి డీజీఎం శ్రీనివాస్ రాజు,ఎలక్ట్రికల్ డిఈ.శ్యామ్ నాయకులు ,కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# సైబరాబాద్ వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ బలోపేతంపై కమిషనర్ సమీక్ష






-- క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన అమలుకు ఆదేశాలు

**శేరిలింగంపల్లి,జూన్ 10 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ జూన్ 10, 2026న పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఘన వ్యర్థాల నిర్వహణ అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలని, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణతో పారిశుద్ధ్య కార్యకలాపాలను సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. శానిటేషన్ ఆటోలు ప్రతిరోజూ తప్పనిసరిగా నిర్వహించబడేలా చూడాలని,దీర్ఘకాలంగా విధులకు హాజరు కాని పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి నివేదించాలని, అలాగే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విధించే జరిమానాలకు సంబంధించిన నివేదికలను ప్రతిరోజూ సమర్పించాలని సూచించారు.నో బిన్ --నో ట్రేడ్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, వ్యాపార సంస్థల్లో వ్యర్థాల నిర్వహణ పట్ల బాధ్యత పెంపొందించాలని ఆదేశించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) అధికారులతో కలిసి అన్ని వార్డుల్లో సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి జోన్‌లోని వార్డులన్నింటినీ జూన్ నెలాఖరులోగా జోనల్ కమిషనర్లు సందర్శించి, గుర్తించిన సమస్యలపై చర్యల నివేదికలను సమర్పించాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణలో భాగంగా డ్రై వేస్ట్,వెట్ వేస్ట్, శానిటరీ వేస్ట్ స్పెషల్ కేర్ వేస్ట్ అనే నాలుగు రకాల వ్యర్థాల వేరు వేరు సేకరణ ను సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ ఆదేశించారు.మూలస్థాయిలోనే వ్యర్థాల వర్గీకరణపై ప్రజలు,వ్యాపార సంస్థలు ఇతర భాగస్వాముల్లో అవగాహన పెంచాలని సూచించారు.పారిశుద్ధ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు శానిటేషన్ సిబ్బంది నియామకం,వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే నిర్మాణ,కూల్చివేత వ్యర్థాలు,ఇతర భారీ వ్యర్థాల సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి,ఆన్-కాల్,షెడ్యూల్డ్ కలెక్షన్ సేవలను అమలు చేసే అవకాశాలను అధ్యయనం చేయాలని సూచించారు.సమావేశంలో కమిషనర్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు గురించి అధికారులకు వివరించారు.నిబంధనల్లో పేర్కొన్న బాధ్యతలు, విధానాలు,వ్యర్థాల నిర్వహణ ప్రమాణాల ను క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ప్రతి అధికారి,సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.పారిశుద్ధ్య కార్యక్రమాల విజయవంతమైన అమలుకు జవాబుదారీతనం, నిరంతర పర్యవేక్షణ, సమయానుకూల నివేదికలు కట్టుదిట్టమైన అమలు అత్యంత అవసరమని కమిషనర్ పేర్కొన్నారు.పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, పర్యావరణహిత సైబరాబాద్ నిర్మాణమే కార్పొరేషన్ లక్ష్యమని,అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పారిశుద్ధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు.

# 260 మందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

- నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సేవా కార్యక్రమం

**బంజారాహిల్స్,జూన్10(ప్రజాజ్యోతి)** : నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎన్బీకే ఫ్యాన్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 260 మందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంగా శ్రీధర్, సూర్యదేవర అవినాష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది సహకారం అందించారని తెలిపారు. ముఖ్య అతిథులుగా సీఓఓ రావి శ్రీనివాస్, డాక్టర్ ప్రేరణ, కళ్యాణ చక్రవర్తి, మండలపు రవి, వి. గోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. యొక్క క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రాం రేపు కూడా కొనసాగనుంది.




# తిమ్మయ్య కుంటలో చెత్త వేయరాదని సర్పంచ్ కు వినతి

**తలకొండపల్లి,జూన్10 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ తిమ్మయ్యకుంటలో చెత్త వేయడం వలన కాలుష్య జలాలు కుంటలో చేరి దానిలోని చేపలన్ని చనిపోవడం జరుగుతుందని రాంపూర్ మత్స్యకార సొసైటీ జనరల్ సెక్రెటరీ చిలుకం శేఖర్ అన్నారు.ప్రతి సంవత్సరం చేప పిల్లలను కుంటలో వేసిన కాలుష్య పదార్థాల నుండి విషవాయులు సంభవించడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వీటిని వెంటనే అరికట్టాలని డంపింగ్ యార్డు కాలుష్య పదార్థాలు తిమ్మయ్య కుంటలో వేయరాదని కోరుతూ గ్రామంలోని గ్రామసభ ఆధ్వర్యంలో సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ కు గురువారం వినతిపత్రం అందజేయడం జరిగింది.తిమ్మయ్య కుంటలో వేసే వ్యర్థ పదార్థాలను మళ్లించి డంపింగ్ యార్డ్ వినియోగించాలని రాంపూర్ మత్సకార సొసైటీ జనరల్ సెక్రెటరీ చిలకం శేఖర్ ముదిరాజ్ నాయకులు తో కలిసి సర్పంచ్ కి గురువారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ నిర్ణయం తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు ముదిరాజ్ నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి,ఏఈఓ అనిత,ఏఎన్ఎం రేవతి,సెక్రటరీ రవీందర్,వార్డు సభ్యులు కే.మధు,టి.జంగిలి,డి.లాలమ్మజంగయ్య,అంగన్వాడి టీచర్స్ పద్మ,లక్ష్మీదేవి, అంజమ్మ,గ్రామ మాజీ సర్పంచ్ మణేమ్మ యాదయ్య,హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ జానయ్య,మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు,మత్సకారి సొసైటీ జనరల్ సెక్రెటరీ శేఖర్ ముదిరాజ్,గ్రామ పెద్దలు రామయ్య,షర్ఫుద్దీన్,హరి మోహన్ రెడ్డి,పెంటయ్య, పకీర,సలీం, మహేష్,రమేష్,మహేష్ జంగిలి,ప్రతినిధులు, అధికారులు,బుక్కీ పర్స్,ఆశ వర్కర్స్,గ్రామ మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సురంగల్ స్మశాన వాటికకు పునర్జీవం..

99 రోజుల ప్రణాళికలో పరిశుభ్రత పనులు పూర్తి

దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్త తొలగింపు.. జేసీబీ, డోజర్లతో భారీ ప్రక్షాళన

స్మశానంలో చెత్త వేస్తే కఠిన చర్యలు: కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ హెచ్చరిక

**మొయినాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సురంగల్ స్మశాన వాటికకు 99 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య ప్రణాళిక ద్వారా కొత్త రూపు తీసుకొచ్చారు. దశాబ్దాలుగా డంపింగ్ చెత్తతో అపరిశుభ్రంగా మారిన ఈ స్మశాన వాటికను పూర్తిస్థాయిలో శుభ్రపరిచినట్లు వార్డు కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా స్థానికులు స్మశాన వాటిక ఆవరణలో చెత్త వేయడంతో ఆ ప్రాంతం తీవ్ర దుర్వాసనకు గురైంది. అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబ సభ్యులు సమాధుల వద్దకు వెళ్లడానికే ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అలాగే గొయ్యి తవ్వే కార్మికులు కూడా అక్కడ పనిచేయలేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను గుర్తించిన మున్సిపల్ యంత్రాంగం, కౌన్సిలర్ శ్రీధర్ చొరవతో ప్రత్యేక చర్యలు చేపట్టింది. మున్సిపల్ చైర్మన్ సూచనల మేరకు జేసీబీలు, ట్రాక్టర్ డోజర్ల సహాయంతో టన్నుల కొద్దీ చెత్తను తొలగించి, భూమిని చదును చేసి పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. దీంతో స్మశాన వాటికలో స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ మాట్లాడుతూ, ప్రజల మనోభావాలతో ముడిపడిన స్మశాన వాటికను పరిశుభ్రంగా ఉంచడం తమ బాధ్యత అని అన్నారు. ఇకపై ఎవరైనా అక్కడ చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్మశాన వాటిక పరిశుభ్రత పనులు పూర్తవడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సురంగల్ స్మశాన వాటిక పరిశుభ్రత పనులను పరిశీలిస్తున్న 14వ వార్డు కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్.



# తీగాపూర్ గ్రామంలో ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, తీగాపూర్ సర్పంచ్ జయప్రదజగన్ మోహన్ రెడ్డి

పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్

తీగాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో మూడు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు





**కొత్తూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో సొంత నిధులతో మూడు చోట్ల ఐమాక్స్ లైట్లు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసి సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..షాద్ నగర్ నియోజకవర్గంలో సొంత నిధులతో ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజు ఒక కార్యక్రమం చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారంతో తీగాపూర్ లో మూడు చోట్ల ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్,మల్లాపూర్ సర్పంచ్ నరసింహ రెడ్డి,మల్లాపూర్ తండా సర్పంచ్ మీనాక్షిదశరథ్ నాయక్,కొత్తూరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాదారం నరసింహులు గౌడ్,సోమ్లా నాయక్,జే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం రాష్ట్ర నాయకుల అక్రమ అరెస్టులు

అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

మధ్యాహ్న భోజనం రాష్ట్ర అధ్యక్షురాలు యెలమోని స్వప్న

**ఇబ్రహీంపట్నం జూన్ 10 ప్రజాజ్యోతి:** అక్రమ అరెస్టులతో ప్రజా సమస్యల పరిష్కరించలేరని మధ్యాహ్న భోజనం రాష్ట్ర అధ్యక్షురాలు యల్లమాని చోప్రా అన్నారు. బుధవారం కందుకూరు మండలం, మీర్ ఖాన్ పేట గ్రామంలో గురుకుల ప్రోగ్రాంకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడంతో, మధ్యాహ్న భోజనం రాష్ట్ర అధ్యక్షురాలు వై స్వప్న, రంగారెడ్డి జిల్లా సభ్యులు జై శిరీష సిహెచ్ సరితను అక్రమంగా పోలీసులు ఇంటి దగ్గరికి వచ్చి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎలమొని స్వప్న మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది మధ్యాహ్నం భోజనం కార్మికులు 30 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనంతో ప్రతిరోజు పాఠశాలలో వంట వడ్డిస్తున్నారు. కానీ మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు మాత్రమే రేవంత్ రెడ్డికి మాత్రం పట్టడం లేదు, ఒకవైపు అక్షయపాత్ర తీసుకొస్తూ ఉన్నాడు. కానీ మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదు, ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సమస్యలు పట్టించుకోలేక పోతే, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.



# గుండ్లవాగు ఆక్రమణపై ఉక్కుపాదం..!





- ఫిర్యాదుతో కదిలిన రెవెన్యూ అధికారులు
- 300 మీటర్ల అక్రమ కాంపౌండ్ వాల్ కూల్చివేత
- కాల్వలను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు
- మొయినాబాద్ తహసిల్దార్ కే. గౌతమ్ కుమార్

**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):** తొల్కట్ట గ్రామ శివారులో గుండ్లవాగును ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు స్పందించి కఠిన చర్యలు చేపట్టారు. కాంగ్రెస్ నియోజకవర్గ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్, ఉప సర్పంచ్ ఎండీ ఇనాయత్, వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఆక్రమణలపై చర్యలు ప్రారంభించారు. సర్వే నెంబర్లు 159, 162, 163, 175 మరియు 177 పరిధిలో ప్రవహించే గుండ్లవాగులో సర్వే నెం.162లో కొందరు వ్యక్తులు మట్టిపూడ్చి పెద్ద ఎత్తున కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు గుర్తించిన తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్, మండల సర్వేయర్ మరియు ఇరిగేషన్ అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. అనంతరం వాగులో సుమారు 300 మీటర్ల మేర నిర్మించిన అక్రమ రాతి కట్టడాన్ని (కాంపౌండ్ వాల్) రెండు జేసీబీల సహాయంతో రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ మాట్లాడుతూ.. వాగులు, కాల్వలు, చెరువుల ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ పేరుతో 11 జీవో పరిధిలో జలవనరులను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే జైలుకు పంపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ జలజ, ఇరిగేషన్ ఏఈలు శివకుమార్, వరప్రసాద్, తొల్కట్ట జీపీఓ గణేష్ పాటు రెవెన్యూ సిబ్బంది జిపిఓలు జానకిరామ్ రవి నరసింహ అజీజ్ రామకృష్ణ రాజు అమర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రతి ఒక్కరి హక్కు సర్కార్ పాఠశాలలోనే నాణ్యమైన విద్య...

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్
రాయపోల్ ప్రభుత్వ పాఠశాల 'బడిబాట'..
ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల చేరికకు ప్రత్యేక డ్రైవ్



**ఇబ్రహీంపట్నం జూన్ 10 ప్రజాజ్యోతి:** విద్య ప్రతి ఒక్కరి హక్కు అని, సర్కార్ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెంచడమే లక్ష్యంగా 'బడిబాట' కార్యక్రమాన్ని, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, రాయపోల్ గ్రామంలో... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ... బాలబాలికకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సంవత్సరం 'బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. పాఠశాల వయస్సు గల పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ విద్య వంటి అనేక సౌకర్యాలను అందిస్తున్నాయని వివరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం నుండి తమ పాఠశాలలో ప్రీ ప్రైమరీ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు కూడా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. అయినప్పటికీ వివిధ కారణాల వల్ల కొంతమంది పిల్లలు పాఠశాలకు దూరమవుతున్నారని, 'బడిబాట' కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరుస్తున్నారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగడం వల్ల విద్యా ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు. ప్రతి చిన్నారి పాఠశాలలో చేరి విద్యను అభ్యసించడం ద్వారా వారి భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని పేర్కొన్నారు. "మన ఊరు మన బడి ప్రతి చిన్నారి బడికి" అనే లక్ష్యంతో అందరూ కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు కృషి చేయాలని కోరారు. బడిబాట కార్యక్రమం విజయవంతం కావడం ద్వారా విద్యావంతమైన సమాజ నిర్మాణం అయన సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ కి అడ్మిషన్ల వెల్లువ

## మూడవ దశ అడ్మిషన్లు దోస్త్ కి జూన్ 15 చివరి తేది







**ఉప్పల్, జూన్ 10 ( ప్రజా జ్యోతి )** ఉప్పల్: డిగ్రీ ఆన్లైన్ సేవల (ఐూూ) ద్వారా అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ కి విద్యార్థుల నుండి మంచి స్పందన లభిస్తోంది. ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ తెలిపారు. మొదటి రెండు దశలలోనే బికాం, బిఏ, బిఎస్సీ (ఎంపిసి/ఎంపిసిఎస్) కోర్సులలో సీట్లు చాలా వరకు భర్తీ అయ్యాయి. ఇక బిఎస్సీ (బి.జెడ్.సి) జీవశాస్త్రాల అధ్యయనం కోసం ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన విద్యార్థుల నుండి మరిన్ని దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్, ఇంటర్ సప్లిమెంటరీ, ఓపెన్ ఇంటర్ (ఝూూ), ఇంటర్ ఒకేషనల్ కోర్స్ (మీూ), బ్రిడ్జ్ కోర్స్ లు పాసైన విద్యార్థులు కూడా డిగ్రీ అడ్మిషన్ కోసం అర్హులని స్పష్టం చేశారు. ఇప్పటివరకూ దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకోనివారు వెంటనే చేసుకోవాలని కోరారు. ఎంసెట్, నీట్ లలో అవకాశాలు కోల్పోయిన విద్యార్థులకు బిఎస్సీ ఎంపిసిఎస్, బిజెడ్సిఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దోస్త్ సమన్వయకర్త జె. విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ, ఉప్పల్ పరిసర ప్రాంత విద్యార్థులు జూన్ 15 లోపు 12816 దోస్త్ కోడ్ కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ ని ఎంపిక చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దోస్త్ లో అడ్మిషన్ పొందిన వారు జూన్ 20 నుండి కళాశాలని సందర్శించి తగిన ధృవపత్రాలను సమర్పించాలనీ, మొదటి సెమిస్టర్ విద్యార్థులకు జూలై మొదటి వారంలో తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియలో మరింత సహాయం కోసం సాంకేతిక సహాయకులు సూర్యని 8985927019 ద్వారా లేదా సమన్వయ కర్తని 8686939844 ద్వారా సంప్రదించగలని తెలిపారు.

# గృహ నిర్మాణ కూలీల నియామకంలో అప్రమత్తత వహించాలి

- సిఐ సత్యనారాయణ




**మేడ్చల్, జూన్ 10 (ప్రజాజ్యోతి):** ఇంటి నిర్మాణ కార్మికులు, కేర్‌టేకర్లు, ఇంటి పనివారిని నియమించుకునే విషయంలో నివాసితులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సూచించారు. గృహ కార్మికులందరికీ పోలీసు వెరిఫికేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని అవగాహన నోటీసు విడుదల చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పోలీసుల దృష్టికి వచ్చిన సమాచారం ప్రకారం, కొందరు నేరస్తులు గృహ కార్మికులు, కేర్‌టేకర్లుగా ఉద్యోగాలు సంపాదించి ఇంటి యజమానుల విశ్వాసాన్ని పొందిన తర్వాత దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఇటీవల జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి మూడు కేసులు నమోదయ్యాయని, వాటిలో ఒకటి లాభం కోసం చేసిన హత్య కేసు కూడా ఉన్నట్లు సీఐ తెలిపారు. ఈ నేపథ్యంలో గృహ కార్మికులను నియమించుకునే సమయంలో వారి పూర్తి గుర్తింపు వివరాలు, శాశ్వత చిరునామా, మొబైల్ నంబర్, ఫోటోలు, చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా ధ్రువీకరించాలని సూచించారు. అలాగే వారి వివరాలను రికార్డు నిర్వహణ కోసం సమీప పోలీస్ స్టేషన్‌కు సమర్పించాలని కోరారు. ఇంట్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం, విలువైన వస్తువులు, లాకర్లు, సున్నితమైన ప్రాంతాలకు గృహ కార్మికుల ప్రవేశాన్ని పరిమితం చేయడం వంటి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే మేడ్చల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతుల మీదుగా "హ్యాపీ ఏంజిల్స్ స్కూల్" ప్రారంభం




**కుత్బుల్లాపూర్ జూన్ 10(ప్రజా జ్యోతి )** 125 – గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన "హ్యాపీ ఏంజిల్స్ స్కూల్" ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు ప్లే స్కూల్ లని, విద్యార్థులు ఆనందంగా విద్యను అభ్యసించడంలో హ్యాపీ ఏంజిల్స్ స్కూల్ మంచి పేరు గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో గుడ్ షేపర్డ్ స్కూల్ కరెస్పాండెంట్ కరుణాకర్, పాఠశాల కరస్పాండెంట్ జయరాం, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, ఎండి.మసూద్, హమీద్, వాహీద్, ఆసిఫ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.!

21వ వార్డు కౌన్సిలర్ చిలకల బుగ్గరాములు
వర్షాకాలంలో అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**ఇబ్రహీంపట్నం జూన్ 10 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 21వ వార్డులో వార్డు సభ నిర్వహించడం జరిగింది. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 21 వ వార్డు కుమ్మరి కుంట కాలనీలో చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర, మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్డు సభ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ చిలకల బుగ్గరాములు హాజరై, సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను అధికారులకు అందించి త్వరగా పరిష్కరించాలని వారికి సూచించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బుగ్గ రాములు మాట్లాడుతూ... వార్డు అభివృద్ధి, పరిశుభ్రత, రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు, తాగునీటి సరఫరా, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు, డ్రైనేజీ నిర్వహణపై దృష్టి సారించాలని, మున్సిపల్ అధికారులకు తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో వర్షాల కారణంగా విష జ్వరాలు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అట్లాగే వార్డ్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలుకల తరుణ్, బి.రాజు, మేకల రాజు కుమార్, వంగపల్లి గణేష్, యంజాల లక్ష్మయ్య, ముదిగొండ అజయ్, మున్సిపల్ అధికారులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ కు డోకా నై

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
ఉపాధి కోసం ఇచ్చిన భూములు..కానీ ఉక్కిరిబిక్కిరి కోసం కాదు
ఎమ్మెల్యే శంకరన్న,జేఏసీ కమిటీకి,వివిధ గ్రామాల ప్రజలకు ప్రత్యేక అభినందనలు
సిద్ధాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్లారం రవీందర్ రెడ్డి



**కొత్తూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** సిద్ధాపూర్ కు డోకా నయ్యే అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీలో ముదిరాజ్ భూమి పూజ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంకరన్న విలేకరులతో మాట్లాడుతూ..కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత చెత్త డంపింగ్ యార్డ్ (ఎకో టౌన్) ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపట్టారు.ఈ నేపథ్యంలో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్థానిక ప్రజల పక్షాన నిలిచారు.డంపింగ్ యార్డ్‌పై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిద్ధాపూర్ గ్రామంలో "ఎకో టౌన్" పేరుతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవద్దని కోరుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ను కలిసి స్పష్టమైన వినతిని అందించన విషయం తెలిసిందే. ఇండస్ట్రియల్ పార్క్ కోసం పేదలు భూములు ఇచ్చింది ఉపాధి కోసం కానీ, పర్యావరణాన్ని,ప్రజల జీవితాలను నాశనం చేసే చెత్త యార్డ్ కోసం కాదని ఆయన తేల్చి చెప్పారు.ఎమ్మెల్యే మాటతో కొత్తూరు మండలం ప్రజలు హాయిగా ఊపిరి పీల్చుకున్నట్లయింది.సిద్ధాపూర్ ప్రాంతంలో ఎటువంటి డంప్ యార్డ్ కు చాన్స్ లేదని అన్నారు. జనం పక్షాన వైపే తాను ఉంటానన్నాడు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి డంప్ యార్డ్ విషయం ప్రస్తావించగా అలాంటిది ఏది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే శంకరన్న,జేఏసీ కమిటీకి,వివిధ గ్రామాల ప్రజలకు ప్రత్యేక సిద్ధాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్లారం రవీందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మహిళా అని చూడకుండా అక్రమంగా అరెస్టు చేస్తారా.?

సీఎం పర్యటన సాకుతో కవుల సరస్వతి అరెస్ట్
తల్లి కంగారు పడుతుందన్న పెడచెవిన పెట్టిన పోలీసులు



**యాచారం, జూన్ 10 (ప్రజాజ్యోతి):** మీర్ఖాన్ పేటలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఎఫ్సిడిఏ) భవన ప్రారంభం నేపథ్యంలో ఫార్మా ఉద్యమకర్త కవుల సరస్వతిని యాచారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బుధవారం నందివనపర్తిలోని తమ నివాసం నుండి సరస్వతి తన సోదరితో పాటు వృద్ధురాలైన తల్లితో కలిసి హైదరాబాద్ బయలుదేరుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. సరస్వతి మాట్లాడుతూ.. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తనను చట్ట వ్యతిరేకంగా అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తల్లి కంగారు పడుతుందని చెప్పినా పెడచెవిన పెడుతూ అక్రమ అరెస్టులకు పాల్పడ్డారని చెప్పారు. పోలీసులు ప్రివెంటివ్ కింద అరెస్ట్ చేశారని చెప్పారు. ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించగా సీఐ నందీశ్వర్ దురుసుగా ప్రవర్తిస్తూ, స్టేషన్‌కు రాకపోతే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తానని బెదిరించారని చెప్పారు. పైపెచ్చు పోలీసులు కారులో ఎక్కించి బలవంతంగా స్టేషన్‌కు తరలించారని చెప్పారు. ఓ సామాన్య పౌరురాలిపై ఈ విధమైన నిఘా ఉంచడం సరైంది కాదన్నారు. అరెస్ట్ సమాచారం తెలుసుకున్న కమిటీ సభ్యులు ముత్యాల వెంకట్ రెడ్డి, బొడ్డు సందీప్, శ్రీకాంత్ నాయక్ స్థానిక రైతులు తక్షణమే ఏసీపీ రాజుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై స్పందించిన ఏసీపీ, ఫోటో వ్యతిరేకంగా ప్రవర్తించిన సీఐని మందలించడంతో పోలీసులు ఆమెను వదిలిపెట్టారు. కాగా స్టేషన్ నుండి పంపించినప్పటికీ, చట్టవిరుద్ధంగా ఒక పోలీస్ పెట్రోలింగ్ వ్యాన్ వెనుక పంపి నిరంతరం వెంబడిస్తూ తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తమ హక్కులకు భంగం కలిగించిన పోలీసులపై ఉన్నతాధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కవుల సరస్వతి డిమాండ్ చేశారు.

## సంపద కార్పొరేట్‌లకు... భారాలు ప్రజలకు

# ఇదే మోడీ ఆర్థిక విధానం

**కుత్బుల్లాపూర్ జూన్ 10(ప్రజా జ్యోతి )** ధరల దోపిడీపై, ప్రజలపై మోపిన భారాన్ని వెంటనే తగ్గించాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా వియస్. బోస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్--డీజిల్, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు, విద్యా--వైద్య ఖర్చులు నిరంతరం పెరుగుతూ సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తీవ్రంగా ఖండిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సమితి పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ మాట్లాడుతూ ప్రజల జీవన వ్యయం ఎంత బాగా పెరిగిందని, 2014లో సుమారు ?410 ఉన్న గృహ వినియోగ ఎల్ పి జి సిలిండర్ ధర ప్రస్తుతం ?1150 దాటిందన్నారు, అంటే 100 శాతానికి పైగా పెరుగుదల అయిందన్నారు. పెట్రోల్ ధరలు లీటర్‌కు ?70 నుండి ?117కు చేరుకున్నాయని, డీజిల్ ధరలు కూడా భారీగా పెరిగాయన్నారు. వంటనూనె ధరలు కొన్నేళ్లలో లీటర్‌కు ?90--100 నుండి ?170--200 వరకు పెరిగాయని, పప్పుధాన్యాలు, కూరగాయలు, పాలు, గుడ్లు, బియ్యం ధరలు కూడా నిరంతరం పెరుగుతుండటంతో ఒక మధ్యతరగతి కుటుంబం నెలవారీ ఖర్చు గత దశాబ్దంలో దాదాపు రెట్టింపు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో “అచ్చే దిన్”, “అభివృద్ధి” పేరుతో గొప్పలు చెప్పిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేడు ధరల పెరుగుదలపై ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు



ఇచ్చే ప్రభుత్వాలకు ప్రజలకు సబ్సిడీలు ఇవ్వడం భారంగా ఎందుకు కనిపిస్తోందని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోతే, మార్కెట్లో మాత్రం అధిక ధరలకు ఎవరు బాధ్యులు అని వారు ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వాలు కనీసం ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంటే ప్రభుత్వాలు ఎవరికి పాలన చేస్తున్నాయని, దేశ సంపద కొద్దిమందికే -- కష్టాలు కోట్లాది ప్రజలకా అని వారు ఏద్దేవా చేశారు. ఒకవైపు కొద్దిమంది కార్పొరేట్ సంస్థల సంపద లక్షల కోట్ల రూపాయల మేర పెరుగుతుంటే, మరోవైపు సాధారణ కుటుంబాలు నెలాఖరు ఖర్చులు తీర్చలేని పరిస్థితికి చేరుకున్నాయన్నారు . ఇది ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితమేనని వారు ఆరోపించారు.ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు పట్టించుకోకుండా ప్రచార ఆర్భాటాలకు, కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని సీపీఐ హెచ్చరిస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని, పెట్రోల్, డీజిల్, ఎల్ పి జి గ్యాస్ ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదారులకు సరసమైన ధరలు అందించాలని, విద్య, వైద్యం, విద్యుత్, రవాణా రంగాలలో ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని, నిల్వదారులు, కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సిపిఐ కార్యవర్గం జిల్లా డి ఆర్ ఓ మాలతీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నిర్వహించిన ధర్నాలో ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సిపిఐ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజనులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ధరల పెరుగుదలపై ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టకపోతే సిపిఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, డీజీ. సాయిలు గౌడ్,తోటపల్లి శంకర్, హరినాథ్ రావు,కె. స్వామి, టి. సత్య ప్రసాద్, రచ్చ కిషన్,నిమ్మల నర్సింహా, యాదయ్య గౌడ్,కృష్ణ, లక్ష్మీ, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్, మండల కార్యదర్శులు దర్శనం యాదగిరి, స్వామి,పి.శ్రీనివాస్, బాబు,నాగరాజు,నరేంద్ర ప్రసాద్, ఈశ్వర్,రాములు గౌడ్, ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు ప్రమీల,వెంకటాచారి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి గిరిజన సమాఖ్య స్వరూప జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహా రెడ్డి, మాధవి, రాంనారాయణ, నర్సింహ, మహాలక్ష్మి, బాపిరాజు, బాలరాజ్,జయచంద్ర, ఇస్తరి,దస్తగిరి, వెంకటరమణ, బషీర్,ఆన్వార్, మహేష్,అజీజ్, గిరిజ,మణెమ్మ, రమ,సదానంద్,నర్సింహారెడ్డి,బాబు,జంగయ్య,అశోక్,వెంకటేష్ లతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న చరిత్రాత్మక హామీ

**సిద్ధాపూర్ లో డంపింగ్ యార్డ్‌కు బ్రేక్**

**జేఏసీ కమిటీకి,వివిధ పార్టీల నాయకులకు,పరిసర ప్రాంత ప్రజలకు ప్రత్యేక అభినందనలు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**

**కొత్తూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న చరిత్రత్మక హామీ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. ?కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత ఎకో టౌన్ (చెత్త డంపింగ్ యార్డ్) ఏర్పాటుపై గత కొన్ని రోజులుగా స్థానిక ప్రజల్లో నెలకొన్న ఆందోళనలకు, భయాలకు షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో స్పష్టతనిస్తూ పూర్తి విరామం పలికారు.ప్రజల పక్షాన నిలబడి ఆయన తీసుకున్న ప్రత్యేక చొరవతో కొత్తూరు మండలంలో ఎలాంటి డంపింగ్ యార్డ్ రాబోవడం లేదనే నిజం తేలడంతో స్థానిక ప్రజలు, రైతాంగం హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారు.?ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు,?పేద ప్రజలు తమ భూములను పరిశ్రమలు,ఉపాధి అవకాశాల కోసం ఇచ్చారు తప్ప, పర్యావరణాన్ని నాశనం చేసే చెత్త యార్డ్ కోసం కాదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘంటాపథంగా తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఆయన స్వయంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ని కలిసి, సిద్ధాపూర్‌లో ఎకో టౌన్ పేరిట డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని స్పష్టమైన వినతిని అందించారు. అంతటితో ఆగకుండా,ఈ సమస్యను గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా,అక్కడ అలాంటి ఏర్పాటు ఏదీ లేదని ముఖ్యమంత్రి



సైతం స్పష్టం చేశారు.”డంపింగ్ యార్డ్ అనేది కేవలం కొన్ని అపోహల వల్ల ప్రచారంలోకి వచ్చిందని, సిద్ధాపూర్ ప్రాంతంలో ఎటువంటి డంప్ యార్డ్‌కు ఛాన్స్ లేదని, తాను ఎల్లప్పుడూ జనం పక్షానే ఉంటానని” గట్టి భరోసా ఇచ్చారు.ఈ చల్లని నిజంతో కొత్తూరు పరిసర ప్రాంతాల్లో రేగిన డంప్ మంటను ఆర్పిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి జేఏసీ,వివిధ పార్టీలు నాయకులకు,పరిసర ప్రాంత ప్రజలకు,మండల ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఉప్పల్‌కు సీఎం వచ్చారు ఒట్టి చేతులతో వెళ్లారు!





**సమస్యలు పట్టని పర్యటన పై బీజేపీ నేత ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ధ్వజం.**

**“అభివృద్ధి ఎక్కడ..? ప్రకటనలు ఎక్కడ..?**

**ఉప్పల్ ప్రజలకు మిగిలింది నిరాశే”**

**జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనం, బస్ టెర్మినల్‌పై నోరు మెదపలేదని విమర్శ**

**ఉప్పల్, జూన్10 (ప్రజా జ్యోతి ):** ముఖ్యమంత్రి ఉప్పల్ పర్యటన పై బీజేపీ నేత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ.. చివరకు నిరాశే మిగిలిందని విమర్శించారు. “ముఖ్యమంత్రి ఉప్పల్‌కు వచ్చారు.. వెళ్లారు.. కానీ ఉప్పల్ సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి”అంటూ వ్యాఖ్యానించారు. ఉప్పల్‌కు అత్యవసరంగా అవసరమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం, ఆధునిక బస్ టెర్మినల్ వంటి ప్రధాన సమస్యలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.

**ప్రజల ఆశలపై నీళ్లు....!!**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఉప్పల్ అభివృద్ధికి భారీ ప్రకటనలు వస్తాయని ప్రజలు భావించారని, కానీ చివరకు ఎలాంటి హామీ లేకుండానే పర్యటన ముగిసిందని ప్రభాకర్ అన్నారు. “విద్యార్థుల సమస్యలు, ప్రజల రవాణా ఇబ్బందులు, మౌలిక వసతుల కొరత ప్రభుత్వానికి కనిపించలేదా?” అని ప్రశ్నించారు.

**భూముల సమస్యకు పరిష్కారం ఏది?**

ఉప్పల్ బాగాయత్ భూముల సమస్యపై కూడా ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన ప్రభుత్వం మౌనం వహిస్తోందని విమర్శించారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, కేవలం పర్యటనలు, ప్రచారాలతో సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ఉప్పల్ అభివృద్ధి కోసం బీజేపీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ గౌడ్, గోంగులూరి శ్రీనివాస్ శర్మ, దేవసాని బాలచందర్, మల్లెల నర్సింగ్ రావు, పి.గోపాల్ గౌడ్, బండారు వెంకట్రావు, మాజీ కార్పొరేటర్లు బండారు శ్రీ వాణి, కక్కిరేణి చేతన,బండి పద్మ, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, ఏసూరి యాదగిరి, వర్కల రాజేందర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, పుప్పాల వెంకటేష్, సతీష్, భరత్ రెడ్డి, తెలంగాణ సంపత్, సంఘీ స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.
బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**బాపూజీనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన జంపన ప్రతాప్**



**బోయిన్ పల్లి,జూన్ 09.(ప్రజా జ్యోతి):** చొప్పదండి ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు కరణ్ సింగ్ ఆధ్వర్యంలో ఒకటవ వార్డు బాపూజీనగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కవ్వంపల్లి సత్యనారాయణను పీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా నియమించడం శుభ పరిణామమని పేర్కొన్నారు. సత్యనారాయణ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరింత పురోభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ క్రీడాకారులు సాయిబాబా యాదవ్, బండి శ్రీనివాస్, బట్టు కొమురయ్య, కాంపల్లి శ్రీకాంత్, అజిత్, కళ్యాణ్, యాదగిరి యాదవ్, సత్యనారాయణ, సురేష్, జై ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ జూన్ 10(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు అదే విధంగా నిజాంపెట్ సర్కిల్ మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్ మరియు బొర్రా చందు పుట్టినరోజు సందర్భంగా శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## హైడ్రా మెట్ టెండర్లలో ఎక్కువమందికి అవకాశం

**టెండరు ప్రకటనలో సవరణలు చేసిన హైడ్రా**

**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి)** వర్షాకాలం వరదలు ముంచెత్తకుండా కాలువల్లో, మ్యాన్‌హోళ్లు, కల్వర్టుల్లో డీసిల్టింగ్ పనులకు గాను మెట్ (మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్)లను ఆహ్వానిస్తూ ఈ నెల 5వ తేదీన హైడ్రా టెండరు ప్రకటన ఇచ్చిన విషయం విధితమే. మూడు కమిషనరేట్ల పరిధిలోని 60 సర్కిళ్లకు గాను 62 టెండర్లకు ఇచ్చిన గడువు 12వ తేదీన ముగుస్తుంది. ఎక్కువ మంది టెండరు ప్రక్రియలో భాగస్వామ్యం అవ్వాలనే ఉద్దేశంతో ఈ సారి మాన్యువల్ డి సిల్టింగ్ వర్కు ఎక్స్‌పీరియన్స్‌తో పాటు.. ఐఆర్‌టీ(ఇన్‌స్టాంట్ రిపేర్ టీమ్స్)లు కూడా టెండర్లో పాల్గొనే అవకాశం కల్పించినట్టు హైడ్రా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకుటెండరు ప్రకటనలో మార్పు చేస్తూ కొరిజాండమ్(సవరణతో కూడిన)ను ఇవ్వడమైంది. ఆన్‌లైన్లో ఈ మార్పులను టెండరు దరఖాస్తుదారులు గమనించవచ్చు. వర్షాలు ప్రారంభం కావడంతో నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదానే ఉద్దేశంతో టెండరు దాఖలు తేదీని మార్పు చేయడంలేదని హైడ్రా స్పష్టం చేసింది. వెనువెంటనే టెండర్ల ఖరారును కూడా ప్రకటించి.. మెట్ టీమ్‌లు రంగంలోకి దిగేలా చేయాలని హైడ్రా భావించింది. ఎక్కువ మంది టెండర్లు దాఖలు చేయాలనే ఉద్దేశంతో హైడ్రా ఈ సవరణను ప్రకటించింది.

# చేప ప్రసాదం పంపిణీలో జన సేవా సంఘ్ సేవా శిబిరం



**హైదరాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి) :** మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి వచ్చిన భక్తుల కోసం జన సేవా సంఘ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం ఏర్పాటు చేసినట్లు సంఘం కోశాధికారి సుశీల్ శ్రీవాస్తవ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయన మాట్లాడుతూ జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ శిబిరంలో పౌష్టికాహారం, పండ్లు, ఖిచిడీ, స్వచ్ఛమైన తాగునీటిని పంపిణీ చేయడంతో పాటు చేప ప్రసాదంపై అవగాహన కరపత్రాలను అందజేసినట్లు చెప్పారు. మెడికల్ కమిటీ కన్వీనర్ సీతారామ్ ఠాకూర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరం ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీ(జైళ్లు) మహమ్మద్ అహసాన్ రెజా ప్రారంభించగా, వందలాది మంది కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

# తడి--పొడి చెత్త వేరు చేస్తేనే ఆరోగ్య గ్రామాలు

- పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెరగాలి
- చేవెళ్ల ఎమ్మార్వో బి. కృష్ణయ్య



**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):** ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో తడి చెత్త--పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పామేన రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మార్వో బి. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లోనూ తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లలోనే చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందిస్తే వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుందని, తద్వారా అంటువ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాదిగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ ప్రజల ఆరోగ్యమే ముఖ్యం

మాటిస్తే తప్పని నైజం ఎమ్మెల్యే శంకరన్నది
కోడిచెర్ల నాలుగో వార్డ్ సభ్యుడు సిహెచ్ నవీన్
అపోహాలు నమ్మొద్దని ప్రజలకు సూచన



**కొత్తూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** సిద్ధాపూర్ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ముదిరాజుల సంఘం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సిద్ధాపూర్ శివారులో డంపింగ్ యార్డ్ (ఎకో టౌన్ ) ఏర్పాటు చేస్తున్నట్లు వస్తున్న అపోహాలు ప్రజలు నమ్మొద్దని,ఇక్కడ డంపింగ్ యార్డ్ కు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు.ప్రజల పక్షాన నిలబడి తాను పోరాటానికి సిద్ధమని అప్పుడే హామీ ఇచ్చానని ఆయన పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, దీంతో స్పందించిన ముఖ్యమంత్రి అక్కడ డంపింగ్ యార్డ్ లాంటి నిర్మాణాలు చేపట్టడం లేదని స్పష్టం చేయడంతో ఎమ్మెల్యే ప్రజల ముందు తేల్చి చెప్పారు.ఈ వార్త విన్న ఈ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకొని ఆనందం వ్యక్తం చేశారు.తమకు అండగా ఉన్నందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న కు, డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాడిన మండల లోని ఆయ గ్రామాల ప్రజలు, నాయకులు పార్టీలకు అతీతంగా సహకరించినవారందరికీ కోడిచెర్ల నాలుగో వార్డ్ సభ్యుడు సిహెచ్ నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భూమి ఉన్న ప్రతి వ్యక్తి రైతు రిజిస్ట్రీ చేసుకోవాలి

శంషాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్వేత

శంషాబాద్ మండలం రామంజాపూర్ లో గ్రామ సభ పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి శ్వేత, సర్పంచ్ లావణ్య దేవేందర్




**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి)** భూమి ఉన్న ప్రతి వ్యక్తి రైతు రిజిస్ట్రీ చేసుకోవాలని శంషాబాద్ మండలం వ్యవసాయ అధికారి శ్వేత పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం రామంతపూర్ గ్రామంలో సర్పంచ్ లావణ్య దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శంషాబాద్ మండలం వ్యవసాయ అధికారి శ్వేత పాల్గొని మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, పెట్టుబడి సహాయం ఇతర వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలు సకాలంలో అందాలంటే రైతులు తప్పనిసరి రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలన్నారు. ఒక గుంట భూమి ఉన్న రైతు కూడా రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ఫార్మర్ ఐడి పొందాలని సూచించారు. ఇంకా రైతు రిజిస్ట్రీ చేసుకుని రైతులందరూ త్వరితగతిన రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైందని గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తల్లితకుండా గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి ప్రభాకర్, వార్డు సభ్యులు, గ్రామంలోని రైతులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరడమ్మ--మైసమ్మ ఆలయానికి అండగా అనంత్‌రెడ్డి

- నిర్మాణ పనుల కోసం రూ.50 వేల విరాళం



**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):** ఊరేళ్ల వార్డులో నిర్మాణంలో ఉన్న ఊరడమ్మ--మైసమ్మ దేవాలయాల నిర్మాణానికి బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు, 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి మనీషా అనంత్‌రెడ్డి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్‌రెడ్డి, బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యరెడ్డి, రామన్నగూడ కౌన్సిలర్ దయాకర్, ఊరేళ్ల కౌన్సిలర్ దప్పు చందు, బీజేపీ నాయకులు అశోక్, శ్రీనివాస్, బీరప్ప, శ్రీకాంత్‌రెడ్డి, తెలుగు శ్రీనివాస్, యాదయ్య, కరుణాకర్, పవన్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, గణేష్, మహేశ్వర్‌రెడ్డి, పాగా వెంకటేష్, జైసింహారెడ్డి తదితరులతో పాటు గ్రామస్తులు హాజరయ్యారు.

## శాతవాహన వ్యాపార వాణిజ్య నిర్వహణ కళాశాల నూతన ప్రిన్సిపల్ నియామకం

**కరీంనగర్ :** శాతవాహన విశ్వవిద్యాలయంలోని వ్యాపార, వాణిజ్య నిర్వహణ కళాశాల (కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్) కళాశాల నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ శ్రీరంగప్రసాద్ ను నియమిస్తూ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఆదేశాలు జారీ చేయగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ నియామక పత్రాలు అందజేయగా విసి సమక్షంలో అందుకున్నారు. డాక్టర్ రంగప్రసాద్ ప్రస్తుతము బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా ఐక్యూఏసి డైరెక్టర్గా పనిచేస్తున్నారు. ఇంతకుముందు ఆయన శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేశారు. అనేక కార్యశాల సదస్సులు బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో నిర్వహించి పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

## పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో థిమెటిక్ ట్రైబల్ యోగ

**పాడేరు :** ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో థిమెటిక్ ట్రైబల్ యోగ నేడు అనగా11వ తేది గురువారం ఉదయం 6 గంటలకు 500 మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిషాంతి . టి ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ రేపు నిర్వహించబోయే యోగా కార్యక్రమానికి పాడేరు ఐటిడిఏ పివిటిజి ఏపీవో వెంకటేశ్వరరావు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. యోగా కార్యక్రమంలో 500 మందికి తక్కువ కాకుండా పాల్గొనే విధంగా ఏర్పాట్లు చూడాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు యోగా కార్యక్రమంలో నిర్వాహకులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. యోగ కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలలో మౌలిక వసతులు ఏర్పాట్లు, మ్యాట్లు, యోగాసనాలు వేయడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ తాగునీటి సదుపాయం, అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. అందరూ విధిగా కామన్ యోగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. స్కూల్, కాలేజ్ విద్యార్థులు, ఎన్ సిసి , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, యూవత పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.ప్రజాప్రతినిధులు , ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలన్నారు.

## బోయిన్‌పల్లి చౌరస్తాలోట్రాఫిక్ నిబంధనలపై అవగాహణ

**సికింద్రాబాద్ :** ఇతర కారణాలతో చనిపోతున్న వారి కంటే కూడా రోడ్డు ప్రమాదలలో చనిపోతున్న వారి సంఖ్యే ఎక్కువగా ఉంటుందని, ఇది చాలా బాధాకరమని మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నేడు బోయిన్ పల్లి చౌరస్తాలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, ఎక్సైజ్, ఆర్టీఏ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై జరిగిన అవగాహణ కార్యక్రమంలో డీసీపీ ముఖ్యాతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ చిన్న చిన్న తప్పిదాలతో ప్రమాదాల బారిన పడి విలువైన ప్రాణాలు పోగొట్టుకోవడం, క్షతగాత్రులుగా మారడం జరుగుతుందని పేర్కొ న్నారు. వాహన దారులే

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ

బీరప్ప గడ్డ లో 34 లక్షల వ్యయం తో బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం
స్మార్ట్ వాటర్ డ్రైన్ బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించిన టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్, జూన్ 10 (ప్రజా జ్యోతి ):** బీరప్ప గడ్డ డివిజన్లోని శ్రీనగర్ కాలనీ నుండి లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధి వరకు సుమారు 34 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ (బాక్స్ డ్రైన్) పనులను జిహెచ్ఎంసి అధికారులతో బస్తీ వాసులతో కలిసి పర్యవేక్షిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీరప్ప గడ్డ శ్రీనగర్ కాలనీ ఇస్త్రీ దబ్బా నుండి లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధిలో స్టార్మ్ వాటర్ డ్రైన్ (బాక్స్ డ్రైన్) ని సుమారు 34 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నామని, గత 30 - 40 సంవత్సరాల ముందు వేసిన పురాతనమైన ఓపన్ నాళాలు ఉండి, ఆ ఓపెన్ నాళాలు శిథిలావస్థలకు చేరి ఎలుకలు పందికొక్కులతో బస్తీ మాసులో తీవ్ర ఇబ్బంది పడుతున్న దృశ్య, అదేవిధంగా వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని చెప్పిన బస్తీ వాసుల అభ్యర్థన మేరకు వీటన్నిటి పరిష్కారం కొరకు ఈ స్టార్మ్ వాటర్ డ్రైన్ (బ్యాంక్ డ్రైన్) నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. ఈ నిర్మాణం పూర్తి అవ్వడంతో బీరప్ప గడ్డ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వర్షపు నీరు, ఎలుకల పందికొక్కుల బెడదతో విముక్తి చెందుతారని కొనియాడారు. 30,40 సంవత్సరాల నుండి ఎ. నాయకుడు పట్టించుకోని ఈ స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ మురికి నాళాలను చెప్పిన వెంటనే ప్రత్యేక శ్రద్ధతో వీటి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం చేయిస్తున్న రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కు బస్తీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు,కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, వంజరి నర్సింగరావు, పండ్ల కిషన్ గౌడ్ తిరుపతి యాదవ్, వెంకట్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ, బంటి గౌడ్, శంకరయ్య, వరమ్మ, శ్యామ్, మొదలగువర పాల్గొన్నారు

## ఊరూరా ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ సలహాదారు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూర ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బర్త్ డే కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.మానకొండూర్ లో...మానకొండూర్ మండల కేంద్రంలోనే కాకుండా కొండపలకల, గంగిపల్లి,వన్నారం, గట్టుదుద్దెనపల్లి,చెంజర్ల, ,నిజాయితీ గూడెం, పెద్దూరుపల్లి,ఖాదరగూడెం ,వన్నారం, రంగపేట, కెల్లేడు, మద్దికుంట, వేగురవెల్లి, ఊటూరు,పచ్చునూరు,వెల్ది, సదాశివపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేశారు.బాణసంచా కాల్చారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, గొల్లెన కుమార్, బుర్ర శ్రీధర్, రామడుగు హరీశ్, దూలం దేవేంద్ర, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, వరాలచారి, జేడి శ్యామ్, బుర్ర శ్రీకాంత్,కనకం కుమార్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఏఎంసీ,సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలో...శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కొత్తగట్టు టెంపుల్ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఉప్పుగల్ల మల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కె .చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.తిమ్మాపూర్ మండలంలో...తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, పోలు రాము, రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి,తమ్మనవేణి రమేశ్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.గన్నేరువరం మండలంలో...గన్నేరువరం మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, బుర్ర తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచారు.బెజ్జంకి మండలంలో...బెజ్జంకి మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, పార్టీ నాయకులు బైరం సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు

# ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేస్తా

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**కొత్తూరు రూ.35 లక్షలతో ముదిరాజ్ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**
**ఎమ్మెల్యేకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన మాజీ తాజా కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్**







**కొత్తూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)**

ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా హాస్టల్ సమీపంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ. 35 లక్షలతో ముదిరాజ్ భవనానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తాజా కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముదిరాజ్ సోదరుల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, స్పెషల్ ఆఫీసర్ అనిత,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు,నందిగామ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, సర్పంచులు గ(బు చౌహాన్,ఎర్రోళ్ల జగన్,బోకుల శ్రీరాములు,తాజా మాజీ కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్,సోమ్లా నాయక్, కమ్మరి జనార్దన్ చారి,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,జగన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందూరి శ్రీనివాస్,యువ నాయకుడు నవీన్ చారి,చింత సాయి తేజశ్వర్, ముదిరాజ్ సంఘం టౌన్ ప్రెసిడెంట్ వీరమోని శివ ముదిరాజ్, మత్స్యకారుల సంఘం కమిటీ అధ్యక్షుడు మాసుల అంజయ్య ముదిరాజ్,మత్స్యకారుల సంఘం కమిటీ గిరి,ముదిరాజ్ సంఘం నాయకులు వీరమోని సత్యనారాయణ,వీరమోని వెంకటయ్య,మాసుల లక్ష్మయ్య, వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్,జనార్దన్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్,ఇప్పల బాలు ముదిరాజ్,మాసుల వెంకటయ్య, ఇప్పల రమేష్ ముదిరాజ్,వీరమోని సిద్ధు,మాసుల సురేందర్, ఇప్పల సురేందర్,వీరమోని మల్లేష్,వీరమోని రామకృష్ణ, వీరమోని నరసింహ, వీరమోని కుమార్,మాసుల శంకర్, మాసుల రాజు,ఇప్పల వెంకటేష్,విజయ్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం నేపథ్యంలో తాగునీరు కలుషితం కాకుండా అప్రమత్తంగా ఉండాలి

**శంషాబాద్ ఎంపిఓ రమేష్ గౌడ్**
**శంషాబాద్ మండలం ముచ్చింతల్ లో జరిగిన గ్రామ సభలో పాల్గొన్న ఎంపిఓ రమేష్ గౌడ్, సర్పంచ్ కత్తుల సుభాష్**






**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి)**

వర్షాకాలం నేపథ్యంలో తాగునీరు కలుషితం కాకుండా అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ ఎంపిఓ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామంలో సర్పంచ్ కత్తుల సుభాష్ అధ్యక్షతన జరిగిన గ్రామసభకు శంషాబాద్ ఎంపీఓ రమేష్ గౌడ్ విద్యార్థిగా పాల్గొని మాట్లాడారు.

వర్షాకాలం ప్రారంభం అయిందని గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. త్రాగునీటి పైప్లైన్ లో ఎక్కడైనా ఇబ్బందులు ఉన్న లీకేజీలు ఉన్న ఇప్పటికప్పుడు వాటిలో పునరుద్ధరించాలన్నారు. సురక్షితమైన త్రాగునీటిని ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా, ఇళ్లలోని చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చేసి గ్రామపంచాయతీ నుంచి వచ్చే చెత్త బండ్లలో మాత్రమే వేయాలన్నారు. వర్షం నీరు వృధా పోకుండా ప్రతి ఒక్క ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక ఇంటి వద్ద మూడు మొక్కలు చొప్పున నాటి వన సంరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క ఓటు నమోదు చేసే విధంగా గ్రామ సర్పంచి వార్డు సభ్యులకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండు,వార్డు సభ్యులు రమాదేవి, రజిని,శివకుమార్, పట్టబాయ్,కృష్ణ, యాదయ్య, శివరామరాజు,సరిత, అలివేలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో నకిలీ పత్రాలతో భూమి కబ్జాకు యత్నం

**కోర్టు ఆదేశాలతో 5 మంది నిందితులపై కేసులు నమోదు**
**నకిలీ పత్రాలు సృష్టించి,కబ్జాకు యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**చిన్న గోల్కొండ రైతు ఆర్.వెంకటేష్**






**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి)**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సయ్యద్ గూడ రెవెన్యూ పరిధిలో లావాణీ పట్ట (ప్రభుత్వ భూమి) 4 ఎకరాల వ్యవసాయ భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేసిన ఐదు మంది వ్యక్తులపై శంషాబాద్ పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల తో కేసులు నమోదయ్యాయి. రాజేంద్రనగర్ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన రైతు ఆర్. వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం సయ్యద్ గూడ రెవెన్యూలో సర్వే నం.24/29లోని 4 ఎకరాల లావాణీ పట్ట భూమి తన తండ్రి రాములు అలియాస్ రామయ్య నుంచి వారసత్వంగా తనకు సంక్రమించిందని, ప్రస్తుతం తానే పట్టాదారు మరియు భూమి స్వాధీనదారునిగా ఉన్నానని పేర్కొన్నారు. అయితే కొందరు వ్యక్తులు నకిలీ రెవెన్యూ రికార్డులు, తప్పుడు సేల్ డీడీల ఆధారంగా భూమిపై హక్కులు ఉన్నట్లు చూపిస్తూ కోర్టుల్లో పలు సివిల్ కేసులు దాఖలు చేసినట్లు ఆరోపించారు. నకిలీ పత్రాలు, తప్పుడు అఫిడవిట్లు, కల్పిత ఆధారాలతో కోర్టును తప్పుదోవ పట్టించి భూమిపై అక్రమ హక్కులు సాధించేందుకు కుట్ర పన్ని ఆరోపిస్తూ పలువురిపై శంషాబాద్ పోలీస్ స్టేషన్లో స్వాతి రెడ్డి, శివ చరణ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కమ్మదనం లక్ష్మమ్మ, ప్రవీణులపై ఫిర్యాదు చేయడంతో 5 మందిపై ఫోర్జరీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కేసు నమోదు చేశారు. ఈ అంశంపై కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, రాజేంద్రనగర్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు శంషాబాద్ పోలీసులు క్రైమ్ నం. 307/2026గా కేసు నమోదు చేశారు. కేసులో దీఎ సెక్షన్లు 336(2), 337, 338, 340(2), 322, 228, 229, 61(2) తీ/ఓ 3(5) తో పాటు ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టంలోని 3(1) (ఎఫ్), 3(2) (ఏ) సెక్షన్ల కింద నేరాలు నమోదు చేశారు. భూమిని కబ్జా చేసేందుకు కుట్రపూరితంగా నకిలీ పత్రాలు సృష్టించి, కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు ఆర్ వెంకటేష్ డిమాండ్ చేశారు.

# నిఘా పెంచండి డిస్పోజల్‌ను కొనసాగించండి

**రంగారెడ్డి సమీక్షా సమావేశంలో డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ అదేశాలు**



**శేర్యలింగంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి):**

నాటుసారాను పూర్తిగా కనిపించకుండా చేయాలని,ఇతర రాష్ట్రాల నుంచి ఎయిర్ పోర్ట్ ద్వారా,ఇతర మార్గాల ద్వారా వస్తున్న నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను పూర్తి స్థాయిలో అదుపు చేయాలని రంగారెడి ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ అన్నారు.బుధవారం ఆబ్కారీ భవన్ సమావేశ మందిరంలో రంగారెడ్డి డివిజన్ సమీక్షా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలోని ఐదు ఈఎస్ జిల్లాల పరిధిలో ఆశించిన రెవెన్యూను రావాలంటే ప్రధానంగా ఎక్సైజ్ స్టేషన్ బాధ్యులతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ టీమ్‌లు బాగా పని చేయాలని,నిఘా పెంచి మద్యం అమ్మకాలపై ప్రభావం చూపుతున్న నాటుసారా,నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్, ఫ్యూరియస్ లిక్కర్‌ను అరికట్టాలని ఆయన ఆదేశించారు.వీటితోపాటు సింథటిక్ డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం,రవాణపై పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు.వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయి,డ్రగ్స్, ఎన్‌పీడీఎల్ మద్యాన్ని,బెల్లం,గుడుంబాలను స్టేషన్లలో నిల్వ చేయకుండా డిస్పోజల్ చేయాలని, డిస్పోజల్‌కు అవసరమైన అను,మతుల కోసం ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. వీటన్నింటిని అరికడితే తప్ప రెవెన్యూ పెరుగదని పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో శంషాబాద్, సరూర్‌నగర్, మల్కాజిగిరి,మేడ్చల్,వికారాబాద్ ఎక్సైజ్ సూపరిటెండ్‌లు కృష్ణ ప్రియ, ఉజ్వలరెడ్డి,నవీన్, ఫయాజోద్దీన్, విజయ్ భాస్కర్‌గౌడ్‌లతో పాటు ఏఈఎస్‌లు,ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు, డీటీఎఫ్‌లు,సీఐలు పాల్గొన్నారు.

## స్పిన్‌మ్యాక్స్ బారక్‌లో డ్రగ్స్ కలకలం.!

**గంజాయితో యువకుడు అరెస్ట్!**



**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలోని స్పిన్‌మ్యాక్స్ టైర్స్ కంపెనీ బారక్‌లో మాదకద్రవ్యాల కలకలం రేగింది. గంజాయి సేవిస్తున్న ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి గంజాయితో పాటు అనుమానాస్పద మాదక పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఈగిల్ టీమ్ అందించిన విశ్వసనీయ సమాచారంతో నార్కోటిక్ డిటెక్షన్ డాగ్ (ఎన్‌డీడీ) బృందం, చేవెళ్ల పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రానికి చెందిన ఉమాకాంత్ నాయక్ (24) అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా, అతని వద్ద 0.94 గ్రాముల గంజాయి, 3.93 గ్రాముల అనుమానాస్పద మాదక పదార్థం లభ్యమయ్యాయి. వెంటనే వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు

**జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినందుకు కృతజ్ఞత**




**శేరిలింగంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ పిఏసి చైర్మన్,శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని బుధవారం శేరిలింగంపల్లి జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో అరెకపూడి గాంధీని కలిశారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినందుకు ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. మియాపూర్ లో జరిగిన బహిరంగ సభలో శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను తన ప్రసంగం ద్వారా వినిపించడంతోపాటు భూ కేటాయింపు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడంపై జర్నలిస్టు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.దీంతోపాటు శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఉన్న కారణంగా చందానగర్ లో కేటాయించిన ఒక ఎకరా స్థలం పక్కనే ఖాళీగా ఉన్న మరో ఎకరా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు ఎమ్మెల్యే గాంధీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఈ విషయమై మరో ఎకరా కేటాయింపు కోసం ప్రభుత్వంతో మరోసారి చర్చించాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... జర్నలిస్టుల సొంతింటి కలను సహకారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. చందానగర్ లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన ఒక ఎకరం స్థలానికి సర్వే నిర్వహించాలని తహసీల్దార్ కు ఫోన్ చేసి సూచించారు.ఈ భూమి పక్కనే ఉన్న మరో ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.గతంలో సబ్ స్టేషన్ కోసం కేటాయించిన సదరు స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని దృష్టిలో ఉంచుకొని సబ్ స్టేషన్ ను మరో ప్రాంతానికి బదిలీ చేయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గాంధీని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్,అమృత్ గౌడ్,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్, జర్నలిస్టులు దేవేందర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో డంపింగ్ యార్డ్‌పై ప్రజా విజయం

**సహకరించిన అన్ని పార్టీలకు, ప్రజలకు జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ కృతజ్ఞతలు!**



**కొత్తూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)**

కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత చెత్త డంపింగ్ యార్డ్ (ఎకో టౌన్) ఏర్పాటుపై నెలకొన్న భయాందోళనలకు షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తన మార్క్ స్పష్టతతో చరమగీతం పాడారు.ప్రజల పక్షాన నిలిచిన ఆయన చొరవతో కొత్తూరు మండలంలో డంపింగ్ యార్డ్ రాబోవడం లేదనే నిఖార్సయిన నిజం తేలడంతో ప్రజలు హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారు.?ఈ ప్రజా విజయం మరియు ఎమ్మెల్యే చారిత్రాత్మక హామీ నేపథ్యంలో, డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటాన్ని నడిపించిన జేఏసీ (జీూజ) కమిటీ అధ్యక్షులు అంబటి ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాద ప్రకటన విడుదల చేశారు.

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి జేఏసీ (జీూజ) ప్రత్యేక కృతజ్ఞతలు**

పేద ప్రజలు తమ భూములు ఇచ్చింది ఉపాధి కోసం కానీ, పర్యావరణాన్ని నాశనం చేసే చెత్త యార్డ్ కోసం కాదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు ఘంటాపథంగా తేల్చి చెప్పారు. స్వయంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ని కలిసి సిద్ధాపూర్‌లో ఎకో టౌన్ పేరిట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవద్దని స్పష్టమైన వినతిని అందించారు. అంతటితో ఆగకుండా,ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, అక్కడ అలాంటిది ఏమీ లేదని ముఖ్యమంత్రి సైతం స్పష్టం చేశారు. బుధవారం కొత్తూరు మండలంలోని ముదిరాజ్ సంఘ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే "డంపింగ్ యార్డ్ అనేది కేవలం అపోహేనని, సిద్ధాపూర్ ప్రాంతంలో ఎటువంటి డంప్ యార్డ్‌కు ఛాన్స్ లేదని, తాను ఎల్లప్పుడూ జనం పక్షానే ఉంటానని" గట్టి భరోసా ఇచ్చారు.ఈ చల్లని నిజంతో కొత్తూరు గుండెల్లో రేగిన డంప్ మంటను ఆర్పిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి జేఏసీ తరఫున,కొత్తూరు ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అంబటి ప్రభాకర్ పేర్కొన్నారు.

**ఏకతాటిపైకి వచ్చి పోరాడిన అన్ని పార్టీలు, ప్రజలకు అభినందనలు**

గత కొన్ని రోజులుగా సిద్ధాపూర్, కొత్తూరు పరిసర ప్రాంతాల మనుగడ కోసం సాగిన ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు తమ సిద్ధాంతాలను పక్కన పెట్టి, ప్రజల పక్షాన ఏకమవడం నిన్న మొన్నటి వరకు ఒక పెద్ద జేఏసీ కమిటీని ఏర్పాటు చేసి,అధికార,ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా నాయకులంతా ఏకమై జేఏసీ ఆధ్వర్యంలో ఉధృతమైన పోరాటాన్ని నిర్వహించారు.

**జేఏసీ కమిటీ చైర్మన్ అంబటి ప్రభాకర్ ప్రకటన:**

"సిద్ధాపూర్ పర్యావరణాన్ని, మన జీవితాలను కాపాడుకోవడానికి గళమెత్తిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ పోరాటంలో జేఏసీకి అండగా నిలిచిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, యువతకు, ముఖ్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయక రోడ్లపైకి వచ్చిన సిద్ధాపూర్, కొత్తూరు మండల ప్రజలకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. మన నాయకుడు ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన మాటతో ప్రజల్లో ఆనందోత్సవాలు నిండాయి."?ఎమ్మెల్యే స్పష్టతతో ఇక సిద్ధాపూర్‌కు ఎలాంటి డోకా లేదు.. చెత్తా-చెదారం చేరే ప్రసక్తే లేదు.. కొత్తూరు మండలం ప్రగతి బాటలో ముందుండడం ఖాయం అని జేఏసీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఈవీఎంల భద్రతలో అలసత్వం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని

**రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు**

**రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు**

**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి)**

ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు సూచించారు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్‌ను రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్**

సి.నారాయణ రెడ్డితో కలిసి గోడౌన్ లో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు మరియు ఎన్నికల సామగ్రి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈవీఎం ల నిర్వహణ, భద్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత, సంరక్షణ, నిర్వహణలో నిర్దేశిత విధానాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.






అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించి, వారి సమక్షంలోనే గోడౌన్‌కు సీల్ వేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహసీల్దార్, ఈవీఎం గోడౌన్ ఇన్‌చార్జి బొమ్మ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోదీ 12 ఏళ్ల ప్రజాసేవకు ప్రత్యేక పూజలు

**చేవెళ్ల, జూన్ 10 (ప్రజా జ్యోతి):**




దేశ ప్రజల చేత వరుసగా ఎన్నికై 4,399 రోజులుగా దేశానికి అంకితభావంతో సేవలందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల విజయవంతమైన ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా చేవెళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం జరిగింది."12 సంవత్సరాల సేవ... అభివృద్ధి... విశ్వాసం" అనే నినాదంతో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజల్లో దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం మరింత వేగంగా కొనసాగాలని, భారతదేశం ప్రపంచ వేదికపై మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాయకులు ప్రార్థించారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ రామన్నగూడ దయాకర్, చేవెళ్ల కౌన్సిలర్ మనీషా అనంత్ రెడ్డి, బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యరెడ్డి, జిల్లా పరిషత్ సభ్యుడు శర్వలింగం, జిల్లా కార్యదర్శి కృష్ణగౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి అగ్రేపల్లి అశోక్, సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, అత్తెల్లి శ్రీనివాస్, యాదయ్య, సామ కృష్ణారెడ్డి, పామిన రవి, పత్తి సత్యనారాయణ, చేగురి ప్రవీణ్ రెడ్డి, పాగా వెంకటేష్, బండారు చంద్రశేఖర్ రెడ్డి, గణేష్, మహేశ్వర్ రెడ్డి, జయసింహ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, శివకుమార్ గౌడ్, మధుకర్ రెడ్డి, దామోదర్ చారి, కరుణాకర్, రామకృష్ణ, శ్రీనివాస్, రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 8 నుంచి హైదరాబాద్‌లో ఆర్చరీ ప్రీమియర్ లీగ్-2

**హైదరాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి) :**

దేశంలోనే తొలి ఫ్రాంచైజీ ఆధారిత ఆర్చరీ టోర్నమెంట్ ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్ అక్టోబర్ 8 నుంచి 18 వరకు హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరగనుందని లీగ్ డైరెక్టర్ అనిల్ కామినేని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

APL
ARCHERY PREMIER LEAGUE

ఏఏఐ సెక్రటరీ జనరల్, ఏపీఎల్ డైరెక్టర్ వీరేంద్ర సచ్‌దేవా తోకలసి ఆయన మాట్లాడుతూ ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్వహించే ఈ 11 రోజుల లీగ్‌లో ప్రపంచస్థాయి ఆర్చర్లు పాల్గొంటారని తెలిపారు. భారత ఆర్చర్లకు అంతర్జాతీయ స్థాయి పోటీ అనుభవం కల్పించి ఒలింపిక్స్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ లీగ్ దోహద పడుతుందని అన్నారు.

## ఆఫ్‌బీట్ హాస్పిటాలిటీకి టార్జన్ నేచర్ రిట్రీట్ కొత్త ప్రమాణాలు

**హైదరాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి) :**



ఈబీజీ గ్రూప్‌కు చెందిన టార్జన్ నేచర్ రిట్రీట్ దేశంలోని అసంఘటిత ఆఫ్‌బీట్ హాస్పిటాలిటీ రంగాన్ని బ్రాండెడ్, విశ్వసనీయ ప్రకృతి-ఆధారిత గమ్యస్థానాలుగా తీర్చిదిద్దేందుకు టార్జన్ లైసెన్సింగ్/ప్రాపర్టీ అప్‌గ్రేడ్ మోడల్‌ను ప్రారంభించినట్లు ఈబీజీ గ్రూప్ చైర్మన్ ఇర్ఫాన్ ఖాన్ బుధవారం నగరరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఫామ్‌స్టేలు, ఈకో-స్టేలు, నేచర్ క్యాంపులు, బుటిక్ రిసార్టులు, స్వతంత్ర రిట్రీట్లకు బ్రాండ్ లైసెన్సింగ్, ఎస్ఓపీలు, సిబ్బంది శిక్షణ, డిజిటల్ మార్కెటింగ్, అతిథి అనుభవ ప్రమాణాలు, ఆస్తి అప్‌గ్రేడ్‌లను అందించనున్నట్లు చెప్పారు. 2026 చివరి నాటికి దేశ వ్యాప్తంగా 1,000కు పైగా అర్హత కలిగిన ప్రకృతి ఆధారిత ఆస్తులను అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. ప్రయాణికులకు భద్రత, పరిశుభ్రత, నాణ్యమైన సేవలతో కూడిన విశ్వసనీయ ఆఫ్‌బీట్ స్టేలను అందించడంతో పాటు, ఆస్తి యజమానులకు ఆదాయ వృద్ధి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.

# డంపునై.. కంపు నై ..సిద్దాపూర్ కు డోకా నై మనసులలో భయాన్ని తుడిచిన ఎమ్మెల్యే మాట..

**వదంతులకు చెక్..కొత్తూరుకు కొత్త ఊరట..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టతతో ప్రజల ఆనందం..**

**ఉపాధి కోసం ఇచ్చిన భూములు...కానీ ఉక్కిరిబిక్కిరి కోసం కాదు.**

**కొత్తూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)**

కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత చెత్త డంపింగ్ యార్డ్ (ఎకో టౌన్) ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపట్టారు.ఈ నేపథ్యంలో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్థానిక బుధవారం ప్రజల పక్షాన నిలిచారు.డంపింగ్ యార్డ్‌పై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిద్ధాపూర్ గ్రామంలో "ఎకో టౌన్" పేరుతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవద్దని కోరుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ను కలిసి స్పష్టమైన వినతిని అందించన విషయం తెలిసిందే. ఇండస్ట్రియల్ పార్క్ కోసం పేదలు భూములు ఇచ్చింది ఉపాధి కోసం కానీ, పర్యావరణాన్ని, ప్రజల జీవితాలను నాశనం చేసే చెత్త యార్డ్ కోసం కాదని ఆయన తేల్చి చెప్పారు.

**డంపింగ్ యార్డ్ పై వదంతులు నిజం కాదు.**

శంఖరుడి మాటతో కొత్తూరు మండలం ప్రజలు హాయిగా ఊపిరి పీల్చుకున్నట్లయింది..బుధవారం కొత్తూరు మండలం లోని ముదిరాజ్ సంఘ భవన ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డంప్ పై వ్యాపించిన వదంతులకు నిజం కాదని కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ ప్రాంతంలో ఎటువంటి డంప్ యార్డ్ కు చాన్స్ లేదని అన్నారు.. జనం పక్షాన వైపే తాను ఉంటానన్నాడు.. డంపింగ్ యార్డ్ రాదంటూ గట్టిగా చెప్పి ఎమ్మెల్యే హామీ వాగ్దానంతో కొత్తూరు జనంలో ఆనంద ఉత్సవాలు నిండాయి.డంపింగ్ యార్డ్ అనేది అపోహే ..ప్రగతి బాటలో కొత్తూరు మండలం ముందు ఉండడం ఖాయమని అయన భరోసా యిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి డంప్ యార్డ్ విషయం ప్రస్థావించగా అలాంటిది ఏది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని ఏమ్మెల్యే పేర్కొన్నారు.

**మాట ఇచ్చాడు నాయకుడు...**
**మనసులోని భయాన్ని తుడిచాడు.**

కొత్తూరు మండల ప్రజల గుండెల్లో రేగిన డంప్ మంటను,చల్లని నిజంతో ఆర్పేశాడు!డంపింగ్ యార్డ్ అనేది అపోహేనని ..ప్రగతి బాటలో కొత్తూరు పయనిస్తుందని.. ఇక చెత్తా లేదు...చెదారం చేరదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేయడంతో అభినందనలు వెల్లువెత్తాయి.డంపింగ్ యార్డ్ అనేది అపోహే ..ప్రగతి బాటలో కొత్తూరు పయనం.. మాట ఇచ్చాడు నాయకుడు...మనసులోని భయాన్ని తుడిచాడు!కొత్తూరు గుండెల్లో రేగిన డంప్ మంటను,చల్లని నిజంతో ఆర్పేశాడు!డంపింగ్ యార్డ్ అనేది అపోహేనని ..ప్రగతి బాటలో కొత్తూరు పయనిస్తుందని.. ఇక చెత్తా లేదు...చెదారం చేరదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం



చేయడంతో అభినందనలు వెల్లువెత్తాయి.డంపింగ్ యార్డ్ అనేది అపోహే ..ప్రగతి బాటలో కొత్తూరు పయనం.. మాట ఇచ్చాడు నాయకుడు...మనసులోని భయాన్ని తుడిచాడు! కొత్తూరు గుండెల్లో రేగిన డంప్ మంటను,చల్లని నిజంతో ఆర్పేశాడు!డంపింగ్ యార్డ్ అనేది అపోహేనని ..ప్రగతి బాటలో కొత్తూరు పయనిస్తుందని.. ఇక చెత్తా లేదు...చెదారం చేరదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేయడంతో అభినందనలు వెల్లువెత్తాయి.

## వంద బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు పూర్తి చేసిన కేర్ హాస్పిటల్స్



**హైదరాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి) :**

కేర్ హాస్పిటల్స్ గత ఐదున్నరేళ్లలో బీఎంఐ 60కి పైగా ఉన్న సూపర్-సూపర్ ఊబకాయం రోగులపై 100 హై-రిస్క్ బేరియాట్రిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిందని కేర్ హాస్పిటల్స్ బంజారాహిల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభినవ్ జోషి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 165 కిలోల బరువు, 63 బీఎంఐ కలిగిన 23 ఏళ్ల యువతికి శస్త్రచికిత్స నిర్వహించడం ద్వారా ఈ మైలురాయిని చేరుకుందని తెలిపారు. జనరల్ అండ్ బేరియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డా.వేణుగోపాల్ పరీక్ నేతృత్వంలోని వైద్య బృందం ఈ శస్త్రచికిత్సలను నిర్వహించిందని తెలిపారు. ఈ ఘనత సంస్థ వైద్య నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అత్యాధునిక లాపరోస్కోపిక్ పద్ధతులతో రోగులు వేగంగా కోలుకునేలా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. డా.వేణుగోపాల్ పరేక్ మాట్లాడుతూ యువతలో తీవ్రమైన ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, స్లీప్ అప్నియా వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు బరువు తగ్గించడమే కాకుండా అనుబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని తెలిపారు.

## సిద్ధాపూర్‌కు ఎలాంటి డోకా లేదు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యే శంకరన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్**

**కొత్తూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)**



సిద్ధాపూర్‌కు ఎలాంటి డోకా లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొత్తూరులో ముదిరాజ్ భవన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత చెత్త డంపింగ్ యార్డ్ (ఎకో టౌన్) ఏర్పాటుపై నెలకొన్న భయాందోళనలకు షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తన మార్క్ స్పష్టతతో చరమగీతం పాడారు.ప్రజల పక్షాన నిలిచిన ఆయన చొరవతో కొత్తూరు మండలంలో డంపింగ్ యార్డ్ రాబోవడం లేదనే తేలడంతో ప్రజలు హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ అన్నారు.?ఈ ప్రజా విజయం ఎమ్మెల్యే చారిత్రాత్మక హామీ నేపథ్యంలో సిద్దాపూర్ ప్రజల తరఫున సర్పంచ్ బాసు నాయక్ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదలు చేశారు.

## చిన్నారులకు అన్ని వసతులతో కూడిన కిడ్స్ స్కూల్ ఏర్పాటు అభినందనీయం

**మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 10 (ప్రజాజ్యోతి)**



ఉదయ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ఎదురుగా బుధవారం 9 లండన్ కిడ్స్ స్కూల్ ను మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి 9 లండన్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ వి. రూపా సునీల్ కుమార్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సాయి చందు లతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కర్మన్ ఘాట్ పరిసర ప్రాంతాల ప్రజల చిన్నారుల కోసం ఇక్కడ కిడ్స్ స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ వి.రూపారాణి మాట్లాడుతూ ఇటీవల కిడ్స్ స్కూల్ పేరుతో ఏర్పాటు చేసిన వాటిల్లో తరగతి గదులు ఇరుకుగా ఉంటూ పిల్లలకు స్వేచ్ఛగా ఆడుకునే అవకాశం లేకుండా పోతుంది అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన తమ కిడ్స్ స్కూల్లో విశాలమైన గదులు, లిమిటెడ్ అడ్మిషన్స్, స్పెషల్ క్లాసులు,ప్రతి క్లాసుకు 20 మంది విద్యార్థులు ఉండేలా చూసుకోవడం తమ ప్రత్యేకత అన్నారు, విద్యార్థులకు అన్ని మతాల పండుగల ప్రత్యేకతను తెలియజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ఆలన పాలన కోసం మదర్ టీచర్, అసిస్టెంట్ టీచర్, కేర్ టేకర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తాము అందించే సేవలకు సంతృప్తి చెందుతారన్నారు. ప్రతి పిల్లవాడి పై వ్యక్తిగత శ్రద్ధ చూపించి కంటిపాపల కాపాడుకుంటామన్నారు. క్లాసులో ఉన్నంతవరకు పిల్లలు తమ ఇంటిని మరిచిపోయేలా తల్లిదండ్రుల అనురాగం ఆప్యాయతలను పంచుతామన్నారు. మరిన్ని వివరాలకు (7780126842) ఫోన్ నెంబర్లు సంప్రదించవచ్చునని తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కోసం అరైవ్ అలైవ్ కార్యక్రమం

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 10 (ప్రజాజ్యోతి)**



అబ్దుల్లాపూర్ మెట్టు విజయవాడ జాతీయ రహదారి కొత్తగూడెం చౌరస్తా యూటర్న్ లో శ్రీ హర్ష మెస్ రెస్టారెంట్ సమీపంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి 2 వి.శ్రీనివాసులు, అడిషనల్ డీసీపీ జి.శ్రీనివాస్ కుమార్, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిసిపి వి శ్రీనివాసులు మాట్లాడుతూ అరైవ్ అలైవు అనేది రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించే కార్యక్రమం అని క్షేమంగా గమ్యం చేరుకోండి అనేది దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. మద్యం తాగి వాహనం నడపడం అతివేగం సిగ్నల్ జంపింగ్ వంటివి ప్రమాదాలకు కారణం అవుతాయని అన్నారు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కారులో వెళ్లేవారు సీట్ బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ రోడ్డు గుర్తులు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడడం మెసేజ్ చేయడం ఎంత ప్రమాదకరమో వివరించారు. భారతదేశంలో ప్రతి ఏట లక్షల మంది రోడ్డు ప్రమాదాలు ప్రాణాలు కోల్పోతున్నారని వీరిలో ఎక్కువమంది 18 నుండి 35 ఏళ్ల యువతే అన్నారు. చిన్న జాగ్రత్తలు తీసుకుంటే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ పై దృష్టి పెట్టాలని, రాత్రి వేళల్లో ప్రయాణాల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని, అలసటగా ఉంటే డ్రైవింగ్ చేయకూడదని, పాదచారులకు సైకిల్ తొక్కే వారికి దారి ఇవ్వాలన్నారు. వేగం థ్రిల్ ఇస్తుంది కానీ ప్రాణం తీస్తుందని ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏ ఈ ఈ, ఆర్ అండ్ బి, విజయవాడ జాతీయ రహదారి- 65 కాంట్రాక్టర్స్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, సుమారు 100 మంది పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ప్రపంచవ్యాప్తంగా తమ కార్యకలాపాలను విస్తరిస్తోన్న థియోమ్







**శేరిలింగంపల్లి,జూన్ 10 (ప్రజాజ్యోతి):**

డేటా భద్రతలో అగ్రగామి ఆవిష్కర్త అయిన థియోమ్, హైదరాబాద్‌లో తమ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించినట్లు బుధవారం వెల్లడించింది. థియోమ్ యొక్క ప్రపంచవ్యాప్త వృద్ధి ప్రయాణంలో ఈ కొత్త భారత కేంద్రం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. విస్తరిస్తున్న తమ వినియోగదారుల సంఖ్యకు, ఉత్పత్తి దృక్పథానికి మద్దతుగా ప్రపంచ స్థాయి ఆవిష్కరణ సామర్థ్యాలను నిర్మించాలనే కంపెనీ నిబద్ధతను ఇది మరింత బలపరుస్తుంది. భారతదేశంలోని ప్రముఖ టెక్నాలజీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్, ఇంజనీరింగ్, ఉత్పత్తి ఆవిష్కరణ,నిర్వహణ నైపుణ్యానికి వ్యూహాత్మక కేంద్రంగా నిలువనుంది. ఇది ఉత్పత్తి అభివృద్ధి, ఆవిష్కరణలను వేగవంతం చేస్తూనే ఈ ప్రాంతంలోని అపారమైన టెక్నాలజీ ప్రతిభను వినియోగించుకోవడానికి థియోమ్‌కు వీలు కల్పిస్తుంది. ఈ త్రైమాసికం చివరి నాటికి 50 మందికి పైగా ఉద్యోగులను నియమించుకోవాలని థియోమ్ యోచిస్తోంది. థియోమ్ ఇండియా కార్యకలాపాల ప్రారంభం,డేటా భద్రత, క్లౌడ్ రక్షణ, ఏఐ-ఆధారిత ఎంటర్‌ప్రైజ్ స్థిరత్వంలో అత్యాధునిక పురోగతులను సాధించేలా బలమైన ప్రపంచ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను నిర్మించాలనే కంపెనీ దీర్ఘకాలిక లక్ష్యంను ప్రతిబింబిస్తుంది. మేము ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరిస్తున్న క్రమంలో,మా హైదరాబాద్ కార్యాలయం ప్రారంభం థియోమ్‌కు ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది,అని థియోమ్ సహ-వ్యవస్థాపకుడు,సీఈఓ నవీంద్ర యాదవ్ అన్నారు. భారతదేశం అసాధారణమైన సాంకేతిక ప్రతిభను,విస్తృత స్థాయి ఆవిష్కరణ సామర్థ్యాన్ని, మా లక్ష్యానికి అనుగుణంగా ఉండే శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థను అందిస్తుంది. మా హైదరాబాద్ కేంద్రం, ఏఐ మరియు డేటా భద్రతా రంగాల్లోని ఆవిష్కరణల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అదే సమయంలో విస్తృతి,వేగం, ప్రభావం కలిగిన కార్యకలాపాలను రూపొందించటంలో మాకు తోడ్పడుతుంది అని అన్నారు. సంక్లిష్టమైన క్లౌడ్ వాతావరణాలలో సున్నితమైన డేటాను భద్రపరచడంలో సంస్థలకు సహాయపడాలనే థియోమ్ లక్ష్యానికి మద్దతుగా, ఇంజనీరింగ్,ఉత్పత్తి అభివృద్ధి, ఆవిష్కరణ విభాగాలలో అధిక ప్రభావం చూపే బృందాలను తీర్చిదిద్దటం పై హైదరాబాద్ కార్యాలయం దృష్టి సారించనుంది. ఈ సందర్భంగా ఐకమ్ (తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్) వ్యవస్థాపక సీఈఓ ఫణి నాగార్జున మాట్లాడుతూ...ఇది హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేస్తున్న మరో సాధారణ కంపెనీ ఇది కాదు. వ్యాపార విస్తరణకు విశ్వసనీయత, భద్రత అత్యంత కీలకంగా మారిన ఈ కీలక తరుణంలో, తమ వృద్ధిలో తదుపరి దశ కోసం హైదరాబాద్‌ను ఎంచుకుంటున్న ఒక వర్ధమాన ఆవిష్కర్త ఇది. ఐకమ్‌గా,మేము బాధ్యతాయుతమైన ఏఐ ప్రమాణాలు, నైతిక విలువలకు సంబంధించిన ఒక విధానానికి నాయకత్వం వహిస్తున్నాము. ఏఐ యుగంలో సంస్థలు తమ డేటాను సురక్షితంగా,విశ్వాసంతో పర్యవేక్షించటానికి, రక్షించుకోవడానికి, వినియోగించుకోవటానికి వీలు కల్పించాలనే థియోమ్ యొక్క ప్రపంచవ్యాప్త లక్ష్యానికి ఇది అనుగుణంగా ఉంది. హైదరాబాద్ యొక్క అసాధారణ ప్రతిభ, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు,అనుకూలమైన పాలన విధానాలతో,ఇక్కడ తమ కార్యకలాపాలను సాగించే ప్రతి కంపెనీతో మరింత బలపడే, నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థకు థియోమ్ ఖచ్చితంగా దోహదపడుతుందనడంలో మాకు ఎలాంటి సందేహం లేదు అని అన్నారు.

# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్ లో మ్యాపింగ్ చేయించుకోవాలి

**శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్**

**శంషాబాద్ మండలం జూకల్ లో గ్రామసభ పాల్గొన్న తహసిల్దార్ అమర్ లింగం గౌడ్,సర్పంచ్ రాళ్లబండి ఐలమ్మ**





**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి)**

ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్ లో మ్యాపింగ్ చేయించుకోవాలని శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం జూకల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ రాళ్లబండి ఐలమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ పాల్గొని రైతు రిజిస్ట్రీ,ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించారు. శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ ను బిఆర్ఎస్ నాయకులు రాళ్లబండి ప్రసాద్ గౌడ్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, పెట్టుబడి సహాయం ఇతర వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలు సకాలంలో అందాలంటే రైతులు తప్పనిసరి రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలన్నారు. ఒక గుంట భూమి ఉన్న రైతు కూడా రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ఫార్మర్ ఐడి పొందాలని సూచించారు. ఇంకా రైతు రిజిస్ట్రీ చేసుకుని రైతులందరూ త్వరితగతిన రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు బిఎల్వోలు అవగాహన కల్పించాలన్నారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరు గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో మ్యాపింగ్ తప్పనిసరి చేసుకోవాలన్నారు. మ్యాపింగ్ చేసుకొని వారు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు బిఎల్వోలు చేస్తున్న ఎస్ఐఆర్ కు సహకరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు కోల్పోకుండా బిఎల్వోలు పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తాళ్ళ గిరీష్ గౌడ్, వార్డు సభ్యులు రుబినా, మంజుల, శిరీష,నవీన్ కుమార్, మమతా,శ్రీకాంత్, శివకుమార్,రాఘవేందర్,సాయికుమార్, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు నీళ్లు

**నల్గొండ :** ఏదైనా పరిశ్రమలకు అనుమతులు రావాలంటే ఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. అయితే కొన్ని పరిశ్రమలు అనుమతులు వచ్చిన తర్వాత ఆ నిబంధనలకు నీళ్ళొదులుతూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కేవలం లాభాల కోసం నడుపుతుంటారు. సరిగ్గా ఇదే విధానం నేడు జిల్లాలోని మేళ్లచెరువులో మైహోమ్ (మహా) సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం అవలంబిస్తున్నట్లు తెలుస్తుందిపర్యావరణ, మైనింగ్ నిబంధనల మేరకే తమ సంస్థ పనిచేస్తుందని చెప్పుకునే యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. వాస్తవికంగా సున్నపురాయి మైనింగ్ కోసం ప్రభుత్వ భూమిని లీజుకు తీసుకొన్న మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ ఏకంగా మైనింగ్ లీజు భూమిలో ప్రైవేట్ రైల్వే లైన్ నిర్మించుకుందనేధి స్థానికులందరూ చర్చించుకుంటున్న మాట. ఇంతటితోనే ఆగకుండా మైనింగ్ లీజు భూమిని కబ్జా చేసి భారీ నిర్మాణాలకు పాల్పడుతున్నారనే అభియోగాలు ఉన్నాయి. అక్రమంగా క్రయ, విక్రయాలు జరుపుతున్నట్లు స్థానికుల ద్వారానే తెలుస్తుంది .చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మిన చందంగా మైహోం సిమెంట్ సంస్థ పేరు చెప్పి కొందరు భూకబ్జాదారులు మైహోమ్ సిమెంట్స్ మైనింగ్ లీజు భూమిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనీ కొందరు స్థానికుల ద్వారా తెలుస్తుంది. ప్రస్తుత టెక్నాలజీ ప్రకారం మైనింగ్ భూమిలో నిబంధనలకు మించి సెంటు భూమి కబ్జా చేసిన చర్యలు దిగుతున్న ప్రభుత్వాలు మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం ఏకంగా ప్రైవేట్ రైల్వే లైన్ నిర్మించినా అడ్డుకోకపోగా భూకబ్జాలను ప్రోత్సహిస్తున్నారంటూ అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మేళ్లచెరువు మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 874లో 567 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలోనే 30ఎకరాల్లో తాసిల్దార్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ ఆఫీస్, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ సహా ఎస్సీ కాలనీ ఇండ్లు ఉన్నాయి. ఇదే సర్వే నెంబర్ గల భూమిలో 141.644 హెక్టార్ల భూమిని సున్నపురాయి మైనింగ్ కోసం మైహోమ్ సిమెంట్ పరిశ్రమకు 1983లో ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. అప్పటి దేవి సిమెంట్స్ పర్యావరణ అనుమతులు తీసుకొని కేంద్ర ప్రభుత్వ అనుమతుల మేరకు మైనింగ్ కార్యకలాపాలు మాత్రమే నిర్వహిస్తుంది. ఇటీవల 2023లో మైహోమ్ సిమెంట్స్ పర్యావరణ అనుమతులను రెన్యువల్ చేసుకుంది. షరతులతో కూడిన అనుమతులను పర్యావరణ శాఖ జారీ చేసింది. కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పు శాఖ జారీ చేసిన పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా మైహోం సిమెంట్స్ పరిశ్రమ మైనింగ్ భూమిలో రైల్వే లైన్ నిర్మాణం చేపట్టిందనేధి అందరికి కనిపిస్తున్న విషయమే. మైనింగ్ లీజు అగ్రిమెంట్ ప్రకారం భూమిని మైనింగ్ కోసమే వినియోగించాలి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు, ఇతర కార్యకలాపాలు చేపట్టరాదు. ఒకవేళ ఏమైనా నిర్మాణాలు, ఇతర కార్యక్రమాలు చేపట్టినా ఖచ్చితంగా పర్యావరణ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ మైహోమ్ సిమెంట్ పరిశ్రమ పర్యావరణ , మైనింగ్ శాఖ కల్లుగప్పి ఏకంగా ప్రైవేట్ రైల్వే ట్రాక్ నిర్మించుకుందనేది స్థానికంగా పెద్ద ఎత్తున వినిపిస్తున్న విమర్శ. 2009లో ఈ మైనింగ్ భూమిని అనుకొని ప్రభుత్వం రైల్వేలైన్ నిర్మించింది. ప్రభుత్వం నిర్మించిన రైల్వేలైన్ కింద మైహోమ్ సిమెంట్స్ మైనింగ్ భూమి కొంతమేర కోల్పోయింది. మైహోమ్ సిమెంట్స్ సైతం మైనింగ్ భూమిలో ఏకంగా తమ అవసరార్థం రైల్వే లైన్ నిర్మించింది. ఇది కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ జారీచేసిన ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పరచారనేది ప్రధాన అభియోగం. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ పత్రంలో కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధన ప్రకారం మాత్రమే మైనింగ్ నిర్వహించాల్సి ఉన్నా అందుకు భిన్నంగా మైహోమ్ సిమెంట్స్ వ్యవహరిస్తుందనీ కొందరు బాహాటంగానే విమర్శిస్తున్నారు. మై హోమ్ సిమెంట్స్ తమ కంపెనీ అవసరార్థం రైల్వే ట్రాక్ నిర్మించుకోవాల్సి వస్తే తన సొంత భూమిలో నిర్మించుకోవాల్సి ఉన్న నిబంధనలకు విరుద్ధంగా సున్నపురాయి మైనింగ్ కోసం కేటాయించిన భూమిలో పర్యావరణాన్ని అనుమతులకు విరుద్ధంగా రైల్వే ట్రాక్ నిర్మించిందనీ ప్రధానంగా వినిపిస్తున్న విమర్శ. ఈ మైనింగ్ భూమి కాకుండా సర్వేనెంబర్ 1057లోని పట్టా భూముల్లో రైల్వే ట్రాక్, లోడింగ్ అన్లోడింగ్ పాయింట్ నిర్మించినప్పటికీ కనీసం గ్రామపంచాయతీ నుండి కూడా ఎటువంటి అనుమతులు తీసుకోలేదనేధి కొందరు స్థానికుల వాదన. .2015లో నిర్మించిన ఈ రైల్వే లోడింగ్ పాయింట్ కి ఇప్పటివరకు కనీసం ఇటువంటి పన్నులు కూడా చెల్లించలేదని విశ్వసనీయంగా తెలిసింది. ఈ రైల్వే ట్రాక్, లోడింగ్ పాయింట్ 12 హెక్టార్లలో మైహోమ్ సిమెంట్ నిర్మించగా, రైల్వే ట్రాక్ కోసం 6 హెక్టార్ల మైనింగ్ లీజు భూమిని వాడుకున్నట్లు తెలిసింది. ఆరు నెలలకు ఒకసారి సున్నపురాయి మైనింగ్ కోసం మైహోమ్ సిమెంట్స్ పర్యావరణ అనుమతులు కొనసాగిస్తుండగా, అదేవిధంగా ఎప్పటికప్పుడు మైనింగ్ కార్యకలాపాలపై ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ కేంద్ర ప్రభుత్వ సంస్థ లెక్కలు కడుతున్నప్పటికీ మైనింగ్ భూమిలో మైహోమ్ సిమెంట్ నిర్మించిన రైల్వేట్రాక్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బహిరంగంగా పర్యావరణ అనుమతులకు ఉల్లంఘించినప్పటికీ పర్యావరణ శాఖ ఇటువైపున కన్నెత్తి చూడదంలేదు అని పలువురు విమర్శిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కన్నుసన్నల్లో నడిచే సున్నపురాయి మైనింగ్ పై మిన్ను కుండటం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అక్రమ నిర్మాణపై విచారణ జరిపి మైహోం సంస్థ పై చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ముంపుకు గురి అయిన కాలనీలను సందర్శించిన బాలింగ గౌతమ్ గౌడ్

**శేరిలింగంపల్లి,జూన్ 10 (ప్రజాజ్యోతి):**



జనప్రియ నగర్ ఫేజ్-1 లో నిన్న కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన కాలనీలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో కలిసి పరిసరాలను పరిశీలించి, వర్షపు నీటి వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఓపెన్ జిమ్‌ను కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయండి. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాను అని బాలింగ్ గౌతమ్ గౌడ్ హామీ ఇచ్చారు. కాలనీవాసులు తమ సమస్యలను స్వయంగా వచ్చి తెలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పల్ రింగ్ రోడ్డులో "అరైవ్ అలైవ్ "తో రోడ్డు భద్రతపై అవగాహన సమావేశం

**"క్షేమంగా ఇంటికి చేరండి మీకోసం మీ కుటుంబం ఎదురు చూస్తుంది "**




**ఉప్పల్, జూన్ 10 ( ప్రజా జ్యోతి ):**



రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీసులు చేపట్టిన »Arrive Alive రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ఆదేశాల మేరకు ఉప్పల్ పోలీసులు ఉప్పల్ రింగ్‌రోడ్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, డీసీపీ సురేష్ కుమార్, మేడ్చల్ జిల్లా వైద్యాధికారి డా. ఉమా గౌరీ, ఆర్టీవో సురేష్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులతో అధికారులు నేరు గా మాట్లాడి ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వల్ల జరిగే ప్రమాదాల తీవ్రతను వివరించారు. క్షణిక నిర్లక్ష్యం కుటుంబాలను విషాదంలోకి నెట్టేస్తుందని హెచ్చరిస్తూ వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుంటూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలపై జరిమానాలు విధించడం కంటే ప్రాణాలను కాపాడడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఇంట్లో "మీ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు ట్రాఫిక్ నిబంధనలు పాటించండి క్షేమంగా ఇంటికి చేరండి" అనే సందేశంతో ఈ కార్యక్రమం ద్వారా వాహనదారుల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించారు.

# మాట నిలబెట్టుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**సిద్ధాపూర్‌కు ఎలాంటి ధోకా లేదు..చెత్త డంపింగ్ యార్డ్ రాబోదు**

**ప్రజల పక్షాన నిలిచిన ఎమ్మెల్యే చొరవతో ఊపిరి పీల్చుకున్న కొత్తూరు మండల ప్రజలు**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొమ్ము కృష్ణ**



**కొత్తూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)**

కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత చెత్త డంపింగ్ యార్డ్ ఎకో టౌన్ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న భయాందోళనలకు వివాదాలకు షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ తన మార్క్ స్పష్టతతో చరమగీతం పాడారు. "సిద్ధాపూర్‌కు ఎలాంటి ధోకా లేదు అక్కడ డంపింగ్ యార్డ్ వచ్చే ప్రసక్తే లేదు అని ఆయన తేల్చి చెప్పారు. బుధవారం కొత్తూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శంకర్ ఈ కీలక ప్రకటన చేశారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే పర్యావరణం దెబ్బతినడంతో పాటు స్థానిక ప్రజలు రైతులు తీవ్ర రోగాల బారిన పడతారని పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రజల కష్టాలను నిరసనలను మొదటి నుండి గమనించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజా పక్షాన నిలిచారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ రాకుండా అడ్డుకుని చారిత్రాత్మక హామీని నిలబెట్టుకున్నారు. ఎమ్మెల్యే తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయంతో సిద్ధాపూర్ కొత్తూరు మండల ప్రజలు ఒక్కసారిగా హాయిగా ఊపిరి పీల్చుకున్నారు. సిద్ధాపూర్ ప్రజల జీవితాల్లో విషాదం నింపే డంపింగ్ యార్డ్ ప్రాజెక్ట్‌ను అడ్డుకుని చారిత్రాత్మక విజయం సాధించిపెట్టినందుకు గాను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొమ్ము కృష్ణ గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.